వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 31, జూలై 2024 | 16 పేజీలు



# 1లక్షా 50వేల రుణమాఫీ రైతు ఖాతాల్లోకి

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడుత రైతు రుణమాఫి 1లక్షా 50వేలను మంగళ వారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి

16 పేజీలో



16 పేజీలో



# రుణమాఫీ ఫలాలు ప్రతి రైతుకు చేరాలి

## జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్.



**ములుగు జిల్లా, జులై 30, ప్రభాతవార్త :** రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వీడియో కాన్షరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫి నిధులు చేరి రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన

# 10 కిలోల మందు పాతర..... నిర్వీర్యం

2 లో..



## పోలీసులకు తప్పిన పెను ముప్పు

**ములుగు క్రైమ్, ప్రభాతవార్త**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్‌లో మరోసారి నక్సలైట్ల పన్నాగాలను సైనికులు భగ్నం చేశారు. 10 కిలోల ఐఈడీని నిర్వీర్యం కమాండ్ స్విచ్ సిస్టమ్ ద్వారా నక్సలైట్లు ఐఈడీని అమర్చారు. సైనికులు తమ విజ్ఞతతో నిర్వీర్యం చేశారు. అందిన సమాచారం ప్రకారం భద్రతా బలగాలకు నష్టం కలిగించేందుకు నక్సలైట్లు కుత్రుబేద్రే రహదారిలోని అంబేలి డ్రెయిన్ సమీపంలో ఐఈడీని అమర్చగా .. మందుపాతర నిర్మూలన సమయంలో, కుట్రు పోలీసు స్టేషన్, డీఆర్‌జీ, బీజాపూర్ బృందం ఐఈడీని స్వాధీనం చేసుకున్నారు. దీని తర్వాత బీడీఎస్ బీజాపూర్ బృందం దానికి డియాక్టివేట్ చేసింది.

**-రాష్ట్ర వ్యాప్తంగా నక్సలిజానికి వ్యతిరేకంగా ప్రచారం ముమ్మరం**

రాష్ట్ర వ్యాప్తంగా నక్సలిజానికి వ్యతిరేకంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రాజ్‌నంద్‌గావ్, కవార్ధా, ఖైరాఘర్, మోహ్లా – మన్‌పూర్ జిల్లాలోని దాదాపు డజను బలగాల శిభిరాలు ఇప్పుడు తరలించబడ్డాయి. అంతర్గత ప్రాంతాల్లో తెరవబడ్డాయి. ఒకప్పుడు నక్సలైట్ల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ఈ శిభిరాలు తెరిచారు.

# సరయూనదిలో జనగామ జిల్లా వాసి గల్లంతు



- పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్ యజమాని కూతురు మిస్సింగ్
- పుణ్యనది స్నానాల కోసం వెళ్లిన కుటుంబం
- లక్ష్మణ్‌ఘాట్ వద్ద ప్రమాదం
- ఇంతవరకూ తెలియని బాలిక ఆచూకి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** అయోధ్యలో సరయూ నది

8 లో..



















# 10 కిలోల మందు పాతర నిర్వీర్యం

మొదటి పేజీ తరువాయి

ఒకప్పుడు నక్సలైట్ల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ఈ శిబిరాలు తెరిచారు. విశేషమేమిటంటే, తన ప్రణాళిక ప్రకారం రాష్ట్ర సరిహద్దులను పూర్తిగా భద్రపరచడానికి పోలీసు శాఖ ఇప్పుడు ప్రచారాన్ని ప్రారంభించింది. దీంతో నక్సలైట్లలో కూడా భయాందోళనలు నెలకొన్నాయి.

**-అంతర్గత ప్రాంతాల్లో శిబిరాలు**

గత కొన్ని నెలలుగా బస్తర్‌తో సహా మొహ్లా – మన్‌పూర్, ఇతర నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఆందోళన తీవ్రరూపం దాల్చడం గమనార్హం. పోలీసులు, బలగాలు నిరంతరంగా నక్సలైట్లను ఎన్‌కౌంటర్లలో హత మార్చు తున్నాయి. ఈ చర్య కింద, ఇప్పటివరకు బలగాలకు ప్రవేశం లేని ప్రాంతాలకు ఇప్పుడు శిబిరాలు మార్చబడుతున్నాయి. విశేషమేమిటంటే ఈ ప్రాంతాల్లో శిబిరాలు ప్రారంభించడం ద్వారా నక్సలైట్లపై ప్రచారాన్ని ముమ్మరం చేయడమే కాకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించే పని కూడా చేస్తున్నారు. దీని ప్రభావం మైదానంపై కూడా కనిపిస్తోంది. అదే సమయంలో, నక్సల్‌ఫంట్‌పై ప్రభుత్వం మారిన వ్యూహం కారణంగా,



నక్సలైట్లపై కార్యకలాపాలు కూడా ముమ్మరమయ్యాయి.

# ముంపు కాలనీలో నోటీసుల అలజడి

## హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలపై బల్దియా దృష్టి

## పట్టాలు ఉన్నా.. పన్నులు చెల్లించినా నోటీసులు జారీ

## గూడు కోసం అపుడు నాయకులు.. ఇపుడు బల్దియా

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, జూలై 30, ప్రభాతవార్త

వరంగల్ నగరంలోని దేశాయిపేట చిన్నవడ్డేపల్లి చెరువు పరివాహక ప్రాంతంలో ఉన్న ఎంహెచ్.నగర్ కాలనీలో ఫుల్ ట్యాంక్ లెవల్‌లో దాదాపు 650 కుటుంబాలు నివసిస్తుండగా గత ప్రభుత్వం అందులో సుమారు 450 మందికి పట్టాలు ఇచ్చిందని, ఇందులో ఎఫ్‌టిఎల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన సుమారు 185 మందికి ఇటీవల బల్దియా టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి నోటీసులు జారీ చేశారు. వీరిలో




చాలామందికి పట్టాలు, గృహాలకు ఇంటి నెంబర్లు, పన్ను చెల్లింపులు, కరెంట్ బిల్లులు కూడా చెల్లిస్తునానమని వారు చెబుతున్నారు. అంతేకాక భద్రకాళి చెరువు పరివాహక ప్రాంతంలోని కాలనీలో ఎఫ్‌టిఎల్ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలపై ఇటీవల గ్రేటర్ వరంగల్ కొరడా ఝుళిపించింది. వారం క్రితం సాయి నగర్, గాయిత్రి నగర్, ఎన్టీఆర్, సంతోషిమాత కాలనీ, భద్రకాళి నగర్ కాలనీల్లో అనుమతులు లేకుండా కట్టిన ప్రహరీ గోడలు, తాత్కాలిక షెడ్లు అన్ని దాదాపు 106 వరకు నిర్మాణాలు కూల్చేశారు. గత రెండు, మూడురోజులుగా నివాస గృహాలు, వాణిజ్య భవనాల యాజమానులకు కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం ఉప కమిషనర్ పేరుతో నోటీసులు జారీ చేస్తున్నారు. కేవలం 4నుంచి 5 రోజుల్లో నోటీసులకు సమాధానం ఇవ్వాలని స్థలానికి సంబంధించిన దస్తావేజులు భవన నిర్మాణ అనుమతి ఉంటే ప్రొసీడింగ్ కాపీలను సమర్పించాలని నోటీసులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నగర్, సంతోషిమాత కాలనీ, సాయి నగర్, గాయిత్రి నగర్ కాలీనల్లో దాదసాపు 270 ఇండ్లకు నోటీసులు జారీ చేయడంతో ఎఫ్‌టిఎల్ పరిధిలో కాలనీలో అలజడులు నెలకొన్నాయి. వారం క్రితమ



షెడ్లు, ప్రహరీ గోడలు తొలగించినట్టు ఇపుడు ఇండ్లను కూడా తొలగిస్తారా అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

**అధికారుల స్పందన**

రాష్ట్ర హైకోర్టు ఉత్వర్వుల ప్రకారమే నగరంలోని ఎఫ్‌టిఎల్ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భద్రకాళి చెరువు, దేశాయిపేట చిన్నవడ్డేపల్లి, ములుగు రోడ్డు కోట చెరువు, కాజీపేట బంధం చెరువుల వద్ద ముంపు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా 80 శాతం వరకు అక్రమ నిర్మాణాలు ఉన్నాయంటున్నారు. నోటీసులు అందుకున్న వారు సమాధానంతో పాటు దస్తావేజులు సమర్పించాలని స్పష్టం చేశారు. ఆగస్టు 5న హైకోర్టులో ఎఫ్టిఎల్ పరిధిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై విచారణ



ఉందని అందుచేతనే బల్దియా టౌన్‌ప్లానింగ్ విభాగం హడావిడిగా నోటీసులు జారీ చేయడం జరిగిందని సమాచారం.

**మంత్రి కొండా సురేఖకు బాధితుల ఫిర్యాదు**

గ్రేటర్ వరంగల్ కాశీబుగ్గ సర్కిల్ ఉప కమిషనర్ జారీ చేసి 270 నివాస గృహాల నోటీసుల విషయాన్ని ఎన్టీఆర్ నగర్, సాయి నగర్, సంతోషిమాత కాలనీ ప్రజలు మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసు కెళ్లారు. కాగా అసెంబ్లీ సమావేశాలు ముగి సిన తర్వాత వరంగల్, హన్మకొండ కలెక్టర్లు, కమిషనర్‌తో మాట్లాడుతానని మంత్రి చెప్పినట్టు సమాచారం.

# ఉన్నతాధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిచడం సరికాదు

## - బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలో సెప్టిక్ ట్యాంక్‌లో పడి చనిపోయిన మృతుని కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేదని అధికారుల దగ్గరికి వస్తే నేడు ఉన్నతాధికారులు కూడా నిర్లక్ష్యంగా పట్టించుకోకపోవడం సరికాదని బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష అన్నారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని పెద్దపల్లి జిల్లా కోయ శ్రీ హర్షకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉన్న సొంత ప్రయోజనాల కోసం కాదని, ప్రజల పక్షాన పోరాటం కోసమే అంటూ గొంతు ఎత్తి చెబుతూ కలెక్టర్‌కు ప్రజల సమస్యలను తీర్చాలని ఎన్నో సమస్యలపైన విన్నవించిన ఏ ఒక్క సమస్య పరిష్కరించి, ప్రజల పక్షాన నిలబడిన రోజే లేదని అన్నారు. నెగ్లిజెన్స్ ఆఫ్ డ్యూటీ కింద కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, దీనిపై చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి దృష్టికి తాను ఖచ్చితంగా తీసుకెళ్తానని, ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా పోరాడుతామని, పెద్దపల్లి పట్టణంలో సెప్టిక్ ట్యాంక్‌లో పడి చనిపోయిన మృతుని కుటుంబానికి న్యాయం చేసేంత వరకు బాధిత కుటుంబం పక్షాన అండగా నిలబడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ లైశెట్టి భిక్షపతి, ముత్తారం రమేష్, పల్లె రాకేష్, చికరాయ్ బిఆర్ఎస్ యువకులు నవీన్, శ్రవణ్, శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలకు జెఎన్‌టియు బిటెక్ సిఎస్ఇ (ఎఐఎంఎల్) అనుమతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలకు 2024 సంవత్సరానికి గాను నూతనంగా జెఎన్‌టియు బిటెక్ సిఎస్ఇ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లర్నింగ్ (ఎఐఎంఎల్) రెండో ఫేస్ తెలంగాణ ఇఎపిసెట్ కౌన్సెలింగ్‌కు అనుమతి లభించింది. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో ఉమ్మడికరీంనగర్ జిల్లా, పెద్దపల్లి జిల్లాలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల 2008వ సంవత్సరంలో స్థాపించిన నాటి నుంచి పరిశ్రమకు కావాల్సిన ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్న ఎప్పటికప్పుడు వినూత్నమైన బిటెక్, ఎంటెక్, ఎంబిఎ, డిప్లమా, డిగ్రీ కోర్సులను ప్రవేశ పెడుతూ 2024లో కూడా బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లర్నింగ్ (ఎఐఎంఎల్) కోర్సు జెఎన్‌టియు, రాష్ట్ర ప్రభుత్వ అనుమతులు పొంది టిజి ఇఎపిసెట్ రెండవ దశలో కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందని, దీన్ని గమనించి కళాశాలను మొదటి ఆప్షన్‌గా ఎంచుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేషన్, ఎఓ సురేష్, రాజిరెడ్డి, విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్, ప్రభాకర్, స్వాతి తదితరులున్నారు.

## మాజీ మంత్రి కొప్పుల పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



జిడికె 2వ గని ప్రమాదంలో పైకప్పు కూలి గాయపడి హైదరాబాద్ ఒమెగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులు శంకర్, నోయల్, సంపత్‌లను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యులు వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఇక ముందు సింగరేణి గనుల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలను తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## మౌన దీక్షకు తరలిన స్పెషల్ టీచర్ల జెఎసి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



స్పెషల్ టీచర్స్, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్ల, స్పెషల్ టీచర్ల జెఎసి ఆధ్వ ర్యంలో మంగళవారం హైదరా బాద్ ఇందిరాపార్కు వద్ద జరిగిన మౌన దీక్షకు పెన్షనర్ల, 398 స్పెషల్ టీచర్ల సిరిసిల్ల జెఎసి ఆధ్వర్యంలో దాదాపు 25 బమంది రిటైర్డు ఉపాధ్యాయులు సిరిసిల్ల నుంచి ప్రత్యేక వాహనంలో బయలు దేరి హైదరాబాద్‌కు మంగళవారం తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో రిటైర్డు ఉపాధ్యాయులు జెఎసి కన్వీనర్ వి.మధుకర్ రావు, కో కన్వీనర్లు ఎ.రాజేశ్వర రావు, రిటైర్డు ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు, ఆనంద రెడ్డి, ఈ.దేవయ్య, శనిగరం అశోక్, బి.ఆనంద్, గాజుల ప్రతాప్, ఎ.హనుమంత రెడ్డి, కె.రమేష్, ఎండి.రియాజుద్దీన్, ఎస్.రాధాకిషన్, ఎస్.రాజేశ్వర రావు, ఎస్.రామారావు, డి.రాజన్న, సిహెచ్.జనార్దన్, ఎస్.రామారావు, టి.అంజయ్య, ఎస్.భాస్కర్, పి.గోవర్ధన్, ఎస్.భూమ్ రావు, బి.దేవరాజం తదితరులున్నారు.

# ఎజెన్సీ మండలాల జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## గూడూరులో టియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో ర్యాలీ

*గూడూరు, జూలై 30, ప్రభాతవార్త*

ఎజెన్సీ షెడ్యూల్డు మండలాల్లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని టియుడబ్ల్యుజె (ఐజెయు) మండల కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు మంగళవారం గూడూరులో ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ స్వేతకు అందజేసారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి జర్నలిస్టులు ర్యాలీని ప్రారంభించి అంగడి సెంటర్‌లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా తహసిల్ కార్యాలయం వరకు వెళ్లి అక్కడ కొద్ది సేపు నినాదాలు చేసి తహసిల్దార్ స్వేతకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎజెన్సీ మండలాల్లో సంవత్సరాల తరబడిగా పని చేస్తున్న జర్నలిస్టులకు ఇప్పటి వరకు ఎలాంటి లబ్ది జరగలేదని, ఇప్పటికైనా ప్రభత్వం ఈ విషయంలో దృష్టి సారించి జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలను కేటాయించి డబుల్ బెడ్‌రూం ఇళ్ల



మంజూరు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యా సంస్థల్లో ఉచిత విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని, ఎజెన్సీలో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ హెల్త్‌కార్డులు జారీ చేసి కార్పోరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించాలని డిమాండ్ చేసారు. జర్నలిస్టుల సంక్షేమం దిశగా ప్రెస్ అకాడమీతో పాటు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున ఎజెన్సీ ప్రాంత జర్నలిస్టుల సమస్యలపై కూడా తగిన విధంగా స్పందించాలని విజ్ఞప్తి చేసారు. గూడూరులో ఇటీవల జరిగిన టియుడబ్ల్యుజే (ఐజెయు) ప్రథమ మహాసభలో ఎజెన్సీ మండలాల జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని జిల్లా కమిటీని కోరిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన కార్యాచరణలో భాగంగా మండలాల వారీగా వినతిపత్రాల సమర్పణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ స్వేత మాట్లాడుతూ టియుడబ్ల్యుజె మండలశాఖ అందజేసిన వినతిపత్రంలోని అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) మండలశాఖ అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, కోరె పాపయ్య, ఎస్టీ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్‌నాయక్, సంఘం మండల ప్రతినిధులు కె కరుణాకర్‌రెడ్డి, బోడ రాజు, సురేష్, యాదగిరి, నవనీత్, వీరస్వామి, వెంకటేష్, రాకేష్, అజయ్‌కుమార్, యాకుబలీ, నరేష్‌లతో పాటు మండలంలోని సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఉపాధి కోసం కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలి

## మహిళాసమాఖ్య వార్షిక మహాసభలో ఎంపిడిఓ

*గూడూరు, జూలై 30, ప్రభాతవార్త*



మహిళల ఆర్థిక స్వావలంబన కోసం గ్రామాల్లో మహిళా పొదుపు సంఘాలు స్థానిక వనరుల ఆధారంగా కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా కుటుంబ పోషణకు అవసరమైన ఉపాధి పొందాలని ఎంపిడిఓ వీరస్వామి కోరారు. గూడూరులోని ఉదయశ్రీ మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 11వ వార్షిక మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంతో పాటు సామాజిక కార్యక్రమాలవైపు కూడా దృష్టి సారించాలని కోరారు. ఈ వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించాలని, ప్రతి మహిళ తమ లోగిలిలో పరిశుభ్రతను పాటిస్తే గ్రామమంతా పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ నిషేధ ఉద్యమానికి కూడా మహిళా సంఘాలు సహకరించాలని కోరారు. ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు కొరకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని కోరారు. డిసిసిబి మేనేజర్ చైతన్య మాట్లాడుతూ మహిళా పొదుపు సంఘాలకు తమ బ్యాంకు నుండి కూడా బ్యాంకు లింకేజి రుణాలు ఇస్తున్నామని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే ఆ గ్రూపుకు డిసిసిబికి వచ్చే లాభాల్లో వాటా కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ బ్యాంకు ద్వారా మహిళా సంఘాలకు రూ.20 లక్షల వరకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎపిఎం రవీందర్ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో మండల సమాఖ్య సుమారు రూ.3.60లక్షల లాభంలోకి వచ్చిందన్నారు. ఇందుకు కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ మహాసభలో ఎంపిఓ సత్యనారాయణ, సమాఖ్య పాలకవర్గ ప్రతినిధులు జోగ కౌసల్య, బొడ్డు సుగుణమ్మ, మన్నెం సౌజన్య, వాసం రేణుక, లింగాల మమత, అకౌంటెంట్ జ్యోతి, సిసిలు, విఓఎలు పాల్గొన్నారు.

# గంగారం మండలంలో అన్ని దారులు బంద్

## పొంగి పొర్లుతున్న కాజ్‌వేలు

*గంగారం, జూలై 30, ప్రభాతవార్త*

భారీ వర్షాల నేపథ్యంలో గంగారం మండలంలోని పలు రహదారులన్నీ మూత పడ్డాయి. వరదనీటి ప్రవాహంతో ఆయా మార్గాల్లోని లోలెవల్ కాజ్‌వేలన్నీ ఉధృతంగా పొంగి ప్రవహిస్తుండడంతో ఆ మార్గాల్లో వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని కాటిన ాగారం-కోమట్లగూడెం గ్రామాల మధ్యలో ఉన్న వంతెనపై వరద తాకిడి ఎక్కువగా ఉండడంతో ఆ మార్గంలో పలు గ్రామాలకు వెళ్లే పలు వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. వాగు దగ్గరకు ఎవరు వెళ్లకుండా గ్రామపంచాయతీ అధికారులు, పోలీసులు రహదారికి అడ్డంగా ట్రాక్టర్‌ను నిలిపిపెట్టారు. ఈ లోలెవల్ వంతెన కారణంగా గత అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అదే విధంగా గంగారం, మర్రిగూడెం గ్రామాల వద్ద కూడా లో లెవల్ వంతెనలు ఉండడంతో అవి పొంగి ప్రవహించినప్పుడు రెండు మూడు రోజులు ఆ మార్గంలో రాకపోకలు స్థంభించడం పరిపాటిగా మారింది. ఆరోగ్య పరంగా ఎవరికైనా ఆపద సంభవించినా కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి కూడా లేకుండా ఉంది. ప్రతి వర్షాకాలంలో ఎదరయ్యే ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.






# ఉత్తమ సేవలకు ఎస్పీ అభినందన

*గూడూరు, జూలై 30, ప్రభాతవార్త*



పోలీస్ స్టేషన్లలో అంకితభావంతో విధులు నిర్వహిస్తు ఉత్తమ సేవలనందించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్‌స్టేషన్లలో ఉత్తమ సేవలందిస్తున్న వారిని గుర్తించి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి ప్రశంసాపత్రాలు అందజేసారు. ఇందులో భాగంగా గూడూరు పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పగడయ్య, స్టేషన్ రైటర్‌గా పని చేసిన కానిస్టేబుల్ ప్రణీత్‌లు కూడా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మండల విద్యావనరుల కేంద్రానికి తాళం

*గూడూరు, జూలై 30, ప్రభాతవార్త*



గూడూరు మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్‌సి)లో పని చేసే సిబ్బంది ఎవరు విధులకు హాజరు కాకపోవడంతో మంగళవారం ఆ కార్యాలయానికి తాళం పడింది. సర్వశిక్ష అభియాన్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులు రెగ్యులర్ చేయాలన్న డిమాండ్‌తో మంగళవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి ఎంఆర్‌సి సిబ్బంది తరలి వెళ్లడంతో కార్యాలయం తెరుచుకోలేదు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసేంతవరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న ప్రధాన డిమాండ్ నేపథ్యంలో చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమానికి గూడూరు మండలం నుండి ఎంఆర్‌సిలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, సిఆర్‌పిలు, ఐఆర్‌పిలు, మెసెంజర్లు తరలివెళ్లారు.

# వర్షానికి కూలిన పెంకుటిల్లు

*గూడూరు, జూలై 30, ప్రభాతవార్త*

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం ఆదివాసీగూడెంలో వర్షానికి మరొక పెంకుటిల్లు నేలమట్టమైంది. పది రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వారం రోజుల క్రితమే ఒకరి ఇల్లు కూలిపోగా సోమవారం రాత్రి మరొకరి పెంకుటిల్లు కుప్పకూలింది. గ్రామంలో పెనక నారాయణ అనే వ్యక్తికి చెందిన పెంకుటిల్లు వర్షం కారణంగా సోమవారం రాత్రి కూలిపోయింది. పేదరికానికి అద్దం పట్టినట్లుగా ఉండే పెంకుటిల్లు నేలమట్టమైన సమయంలో ఆ వ్యక్తి అందులో లేకపోవడంతో ప్రమాదం నుండి బయటపడ్డాడు. వారం రోజుల క్రితం కూలిన ఇల్లు కొడుకుది కాగా ఇప్పుడు కూలిన ఇల్లు తండ్రిది కావడం గమనార్హం.



## హాస్పిటల్ సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలని డిఎంఈకి ఫిర్యాదు

*భూపాలపల్లి రూరల్, జూలై 30, (ప్రభాతవార్త)*




జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వంద పడకల హాస్పిటల్ సూపరింటెండెంట్‌తో పాటు డాక్టర్లపై చర్యలు తీసుకోవాని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు ఫిర్యాదు అందజేసిన భూపాలపల్లి యువకుడు పిప్పాల రాజేందర్. వివరాల్లోకి వెలితే తన అక్క సాగి స్వరూప ట్రీట్మెంట్ విషయంలో వంద పడకల హాస్పిటల్ లో అడ్మిట్ అయితే డాక్టర్లు మరియు సూపరింటెండెంట్ నిర్లక్ష్యం వహించడంతో ప్రాణాపాయస్థితికి కారణమైనందున మరియు వారి బంధువులకు తన కిందిస్థాయి డాక్టర్స్ మరియు సిబ్బంది చేత సూపరింటెండెంట్ బంధువుల హాస్పిటల్‌లో అయినాఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు రిఫర్ చేసే విధంగా ప్రోత్సాహిస్తున్నారని నిరుపేద పేదల వైద్యం కోసం వస్తే వారి బలహీనతను ఆసరగా చేసుకొని ఆర్థికంగా దోపిడి చేయాలని ప్రైవేట్ హాస్పిటల్‌కు ప్రిఫర్ చేస్తున్నారని ఈ విషయమై సూపరింటెండెంట్ మరియు సంబంధిత సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఫిర్యాదు అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతంద కాకుండా చూడాలని ఈ సందర్భంగా డిఎమ్ఈని కోరారు.

## పాలకులకు రహదారులపై పట్టింపు లేదా

**-నడవడానికి వీలు లేకుండా ఉన్న రహదారులు**

**-పట్టించుకోని అధికారులు**

*నల్లబెల్లి, జూలై 30, (ప్రభాతవార్త)*



ఎన్నికలకు ముందు ప్రణాళికలు సిద్ధం చేసి గ్రామంలోని పెండింగ్‌లో ఉన్న రహదారుల కోసం కంకర మొరం పోసి ఉంచడంతో ఎన్నికల కోడ్ రావడంతో ఆ పనులు అక్కడికక్కడే ఆగిపోయాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మా రహదారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని మండలంలోని రుద్రగూడెం నుంచి చిన్నతండాకు పోయే ప్రధాన రహదారి బురదయమంగా మారిందని గ్రామస్తులు వాపోయారు. తరుచు ఈ ప్రధాన రహదారి గుండా చిన్నతండా గ్రామస్తులు రుద్రగూడెం గ్రామానికి చేరుకోవాల్సి ఉండగా గత 15 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు నడవడానికి వీలు లేకుండా బురమయంగా మారడంతో వృద్ధులు వ్యవసాయదారులు ఇబ్బందులను ఎదుర్కొంటామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రణాళికలతో సిద్ధం చేసిన ఈ రహదారిని ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా పటిష్టంగా ఈ రహదారిని నిర్మించాలని, గ్రామస్తులు, వృద్ధులు ప్రభుత్వాన్ని కోరారు.

## వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**-వరంగల్ గ్రూప్ చైర్‌పర్సన్ రేవ సుప్రియ సర్వేష్**

*చెన్నారావుపేట, జూలై 30, (ప్రభాతవార్త)*



వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీఎస్ఐ వరంగల్ గ్రూప్ చైర్‌పర్సన్ రేవ ఆర్ సుప్రియ సర్వేష్, డాక్టర్ స్వరూపలు అన్నారు. ఈ మేరకు మండలంలోని సూర్యాపేట తండాలో మంగళవారం సీఎస్ఐ కరీంనగర్ అధ్యక్ష మండలం వరంగల్ గ్రూప్ చర్చి కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీలు, చిన్నపిల్లలకు కంటి, సీజనల్ వ్యాధులపై పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్యంను ఎవరూ కూడా నిర్లక్ష్యం చేయకూడదన్నారు. జ్వరం వచ్చిన, ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. ఈ వైద్య శిబిరంలో దయసిస్ మినిస్ట్రియల్ కన్వీనర్ రేవ ఇ పాల్, రేవ ఇ.సహోదర్, డికెన్ దీపక్, డికెన్ జోసఫ్ కిషోర్, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల అశోక్ గౌడ్, డాక్టర్ తేజస్వీ, డాక్టర్ సంజీవరావు, లయన్ డాక్టర్ ఉషామార్తా, రిబ్కా జాన్, స్టాఫ్ నర్స్ స్వరూపరాణి, ఏఎన్ఎం లలిత, జయంతి, హెలెన్, ప్రేమలత, శాంతమ్మ, సరోజ, సుజాత, శరత్ హాస్పిటల్ టీం సభ్యులు ఆశ వర్కర్లు, తండా ప్రజలు ఉన్నారు.

## నిర్మాణ దశలో ఉన్న భవనాలను వినియోగంలోకి తేవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



నిర్మాణ దశలో ఉన్న భవనాలు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజనీరింగ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నందు పిపిఒ, టిజిఐఐఎస్, టిజిఈడబ్ల్యూఐడిసి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖకు 16 అంగన్వాడీ భవనాలు నిర్మాణ బాధ్యతలు అప్పగించామని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయినందున పనులు చేపట్టాలని సూచించారు. అలాగే ఆప్ గ్రేడ్ చేసినవి, మరుగుదొడ్లు, మంచినీరు సౌకర్యం కల్పించాల్సి న భవనాల పనులు చేపట్టాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 90 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు చేపట్టగా వాటిలో 63 భవనాలు పురోగతిలో ఉన్నాయని, 12 భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మిగిలిన 15 భవనాల పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని టిజిఐఐఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తి అయిన భవనాలు ప్రారంభించడానికి షెడ్యూల్ ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, మహిళా సంక్షేమ అధికారి చిన్నయ్య, టిజిఈడబ్ల్యూఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, పిఆర్ ఈఈ దిలీప్ పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-పిఏసిఎస్ ద్వారా ఐదు కోట్ల రూపాయల రుణమాఫీ**

**-రేగొండ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ విజ్ఞన్ రావు**

*రేగొండ, జూలై 30, (ప్రభాతవార్త)*



కాంగ్రెస్ ప్రభుత్వం పంట రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందని రేగొండ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రేగొండ పిఏసిఎస్ ద్వారా మొదటి ఫేస్‌లో 739 రైతులకు గాను మూడుకోట్ల 42 లక్షల 40వేల113 రూపాయల, రెండవ దశలో 195మంది రైతులకు గాను ఒక కోటి 31 లక్ష 63 వేల 821 రూపాయలు వచ్చాయని తెలిపారు. రుణమాఫీ అయిన రైతులకు ఇప్పటికే తిరిగి వ్యవసాయ రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటికే సుమారు 100 మంది రైతులు రుణమాఫీ తీసుకున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు రుణపడి ఉంటామని అన్నారు. రుణమాఫీని సద్వినియోగం చేసుకొని రైతులంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. పంటలు పండించేందుకు రుణమాఫీ రైతులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తూనే రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ చేసిందని అన్నారు.

## రాష్ట్ర క్యాబినెట్లో లంబాడి సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కాంగ్రెస్ నేతలకు వినతి పత్రం

*భూపాలపల్లి రూరల్, జూలై 30, (ప్రభాతవార్త)*

లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ మరియు కేసి వేణుగోపాల్‌ను లంబాడి సంఘాల జేఏసీ నాయకులు మంగళవారం కలిసి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో లంబాడి సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం లంబాడి జేఏసీ నాయకులు అందించారు. అనంతరం జేఏసీ నాయకులు నంగావత్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ దీనిపై కేసి వేణుగోపాల్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడి జేఏసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్ బహుకరణ

*కాటారం, జూలై 30, (ప్రభాతవార్త)*



కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, భూపాలపల్లి జిల్లా అడ్వకేట్ వి. శ్రావణ్ రావ్ సహకారంతో స్వయం కృషి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఈరోజు రెయిన్‌కోట్‌లను అందించారు. ప్రతిరోజూ గ్రామాలలో పరిశుభ్రత కోసం పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా వారికి అవసరమయ్యే విధంగా రెయిన్ కోట్‌లను అందించామని సేవా సంస్థ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొట్టే సతీష్, సందీప్, అఖిల్ మాహదేవ్, రవి, రమేష్ మరియు సాయి పాల్గొన్నారు.

## ఆన్‌మ్యాన్డ్ కార్మికుల పక్షాన ధన్యవాదాలు

*ముగుళ్ళపల్లి, జూలై 30, (ప్రభాతవార్త)*

శాసనసభ సమావేశాలలో తెలంగాణ విద్యుత్ సంస్థలో టీజీ ఎస్‌పిడిసిఎల్‌లో ఆర్టిజన్ కార్మికులుగా టీజీ ఎన్‌పిడిసిఎల్ సంస్థలో కూడా వారిని క్రమబద్ధీకరించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి అసెంబ్లీ సమావేశాలలో ఆన్‌మ్యాన్డ్ కార్మికుల సమస్యలపై లేవనేత్తి వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడాన్ని ఆన్‌మ్యాన్డ్ కార్మికుల పక్షాన స్వాగతిస్తున్నామని తెలంగాణ విద్యుత్ ఆన్‌మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ కార్మికుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం స్పందించి తమను గుర్తించాలన్నారు.

## అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**-భూపాలపల్లి డి.ఎస్.పి. సంపత్ రావు**

*భూపాలపల్లి రూరల్, జూలై 30, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి మండలం అటవీ గ్రామాలలో మంగళవారం భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు ఆధ్వర్యంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్ఐ సుధాకర్ తమ సిబ్బందితో భూపాలపల్లి అటవీ ప్రాంతామైన పందిపంపులలో విస్తృత తనిఖీలు నిర్వహించి అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోకి వచ్చినట్లయితే వెంటనే భూపాలపల్లి పోలీస్‌కు సమాచారం ఇవ్వాలని అలాగే చట్ట వ్యతిరేక పనిచేసే వ్యక్తులకు సహకరించరాదని ఈ సందర్భంగా తెలిపారు.

## చంద్రుగొండలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

*నెక్కొండ, జూలై 30, (ప్రభాతవార్త)*

మండలంలోని చంద్రుగొండ గ్రామంలో పౌరహక్కుల దినోత్స కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ భవనం వద్ద ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ తహసీల్దార్ పల్లకొండ రవి హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రశ్నించే హక్కులను సాధించుకోవాలని హక్కులతో పాటు బాధ్యత కలిగి ఉండాలని, అంబేద్కర్ కలలు కన్న సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బి.శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.హేమలత, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, హెచ్‌డబ్ల్యూవో ఎన్.రాజేంద్రప్రసాద్, సిసి కే.శారద, వీఆర్ఏలు సుధాకర్, రాజేష్, పంచాయతీ సెక్రటరి వి.సుమన్, అంగన్వాడీ టీచర్లు ఏ.సుభద్ర, డి.పద్మ, సిఏ బాకీ భిక్షపతి, గ్రామ పంచాయతీ సిబ్బంది బక్కి కర్నాకర్, రాళ్లబండి కిషోర్, కొత్తూరి ఐలయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**-కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్‌కు వెంటనే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి**

**-గాడిద గుడ్డు పెట్టడం అనేది ఎంత వాస్తవమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు కూడా అంతే వాస్తవం**

**-బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి**

**-బీజేపీ ఓబిసి మోర్చా హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన**

**-జిల్లా కలెక్టర్‌కి మెమోరండం అందజేసిన నేతలు**



ప్రభాతవార్త-సుబేదారి:

కాంగ్రెస్ పార్టీ ఎన్నో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి అందరిని మోసం చేసిన విధంగానే బీసీలను కూడా మోసం చేసిన పెద్ద 420 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్‌కి వెంటనే నిదులు కేటాయించి అమలు చేయాలని,అంతేకాకుండా 2096లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్లో కేవలం 9200కోట్ల మాత్రమే కేటాయించడం రాష్ట్ర జనాభాలో 50శాతం పైగా ఉన్నటువంటి బీసీలను మోసం చేయడమే అవుతుంది అని వెంటనే బడ్జెట్లో బీసీ డిక్లరేషన్ అమలుకు అవసరమైన 50వేల కోట్ల రూపాయలు కేటాయించి ఖర్చు చేయాలని అంతేకాకుండా మీరిచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ప్రాతినిధ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బీసీలందరూ రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల భరతం పట్టడానికి సిద్దంగా ఉన్నారు అని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి హెచ్చరించారు.మంగళవారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయం వద్ద బిజెపి ఓబిసి మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణచారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి హాజరైయ్యారు.ధర్నా అనంతరం బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్‌కి మెమొరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివ కుమార్, డా.పెసరు విజయ్ చందర్ రెడ్డి, రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, ఆర్‌పి.జయంత్ లాల్, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, కార్పోరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, బైరి శ్రావణ్, చల్లాజైపాల్ రెడ్డి, రత్న లక్ష్మి, చాంద్ పాషా, మట్టా రాజశేఖర్ రెడ్డి, మాలోతు నాను నాయక్, గై సారంగపాణి, నర్మెట్ల శ్రీనివాస్ రావు, అరణ్య రెడ్డి, రవీందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు భాస్కర్, శ్రావణ్, తిలక్, గోపి, పెద్దమ్మ నాగరాజు, వివిధ డివిజన్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రోజును సెలవుదినంగా ప్రకటించాలి

**-బోనగాని యాదగిరి గౌడ్**

ప్రభాతవార్త-సుబేదారి:



బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి (ఆగస్టు 18) రోజును సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు.మొగుల్ సామ్రాజాన్ని ఎదురించి గోల్కొండ కోటను జయించిన వీరుడు పాపన్న గౌడ్ అని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయనకు సమూచిత గౌరవం ఇవ్వాలని కోరారు.భావి తరాలకు తెలిసే విధంగా పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో లిఖించాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు.జనగాం జిల్లాను పాపన్న జిల్లాగా ఆగస్టు 18లోపు ప్రకటించి వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని యాదగిరి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

## జెడ్పిహెచ్‌ఎస్ ప్రాథమిక పాఠశాలలో తిధి అనే ప్రత్యేక కార్యక్రమం

పర్వతగిరి, జులై 30, ప్రభాతవార్త



జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి మరియు ప్రాథమిక పాఠశాలలో శిక్షా సప్తాలో భాగంగా మంగళవారం తిధి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల నోడల్ ఆఫీసర్ జి లింగారెడ్డి పాల్గొని సమాజంలోని వ్యక్తుల వారి జన్మదినం లాంటి ముఖ్యమైన రోజులలో పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వేళ పండ్లు, స్వీట్లు లాంటి పోషక పదార్థాలను అందిస్తే అది పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.మంగళవారం ప్రతి తిధి సందర్బంగా మహంకాళి రామస్వామి టీచర్ వారి అమ్మ మహంకాళి ఎల్లమ్మ స్మారకార్థం ఉభయ పాఠశాలల విద్యార్థులకు అరటిపళ్లను అందించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొట్ల గీత, హైస్కూల్ హెడ్ మాస్టర్ పాక రమేష్ బాబు, పిఎస్ హెడ్మాస్టర్ రమణారెడ్డి మరియు ఉపాద్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొంకపాకలో అస్తవ్యస్తంగా జిపి బిల్డింగ్ నిర్మాణ పనులు

పర్వతగిరి, జులై 30, ప్రభాతవార్త



పర్వతగిరి మండలం కొంకపా కలో అస్తవ్యస్తంగా జిపి బిల్డింగ్ నిర్మాణ పనులను సంబంధిత కాంట్రాక్టర్ నిర్వహిస్తు న్నాడు. ఎస్టిమేషన్లో ఉన్నట్లు కాకుండా కాంట్రాక్టర్ తన ఇష్టానురాజ్యంగా పనులు నిర్వహిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.బేస్మెంట్ లెవల్లో నిర్మాణం ఇలా ఉంటే బిల్డింగ్ పూర్తయ్యే వరకు ఇంకా ఎలా ఉడాలి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.నిర్మాణ సమయంలో పర్యవేక్షణలో ఉండాల్సిన ఆఫీసర్లు ఎవరూ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగగా పనులు నిర్వహిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పాత బిల్డింగ్ సంబంధించిన బేస్మెంట్ రాళ్ళు తీసి నిర్మాణానికి అదే వాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలి

శాయంపేట, జులై 30, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులకు ప్రతినెల 25వేల వేతనం,250 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వాలని ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు పొడిశెట్టి గణేష్ అన్నారు.అనంతరం ఉద్యమకారుల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాల ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రం అన్నారు.ఆర్థికంగా,ఆరోగ్యరిత్య నష్టపోయిన ఎన్నో కేసులైన తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతినెల 25వేల వేతనం,250చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెంటనే అసెంబ్లీ బిల్లు ప్రవేశపెట్టి ఇచ్చిన మాటను నిలుపుకోవాలని లేకుంటే మళ్లీ ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు పొడిశెట్టి గణేష్, కొమ్ముల శివ, గిద్దమరి సురేష్, దుంపల మహేందర్ రెడ్డి, ఎండి రఫీ, రాజ్ మహమ్మద్, మాథర్ నమిత బాజీ అశోక్, కానుగుల నాగరాజు, వనం దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడిగా చిన్నపాక శ్రీకాంత్**

పర్వతగిరి, జులై 30, ప్రభాతవార్త



మండల పరిధిలోని కల్లెడ గ్రామ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగగా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చిన్నపాక శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ కల్లెడ గ్రామ అభివృద్దిలో అంబేద్కం యువజన సంఘం కృషి ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.అంబేద్కర్ యువజన సంఘం అభివృద్దికి,అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని,అందుకు గ్రామ ప్రజల,సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు.సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వ్యవస్థాపక కమిటీకి,ప్రస్తుత అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.నూతన కమిటీ సభ్యులుగా అధ్యక్షులుగగా చిన్నపాక శ్రీకాంత్, ఉప అధ్యక్షుడు నక్కరాజు, కార్యదర్శి బుర్కి రవికుమార్, కోశాధికారి యాసరపు సురేష్, దాసరి రాజు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలి

**-బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్**

పరకాల, జులై 30, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ముఖ్యమైన హామీ నిరుద్యోగుల కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ను ప్రకటిస్తా అని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంపీ రాహుల్‌తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగిందన్నారు.ఎనిమిది నెలలు గడుస్తున్న ఇంతవరకు జాబ్ క్యాలెండర్లు ప్రకటించకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని ఆయన అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్



- ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి.
- డయల: 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలి.
- గంజాయి అక్రమ రవాణానవాహన తనిఖీలను పెంచండి.

*ములుగు క్రైమ్,జూలై 30, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా, వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డా॥ శబరీష్, ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ నునిశితంగా పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకొని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించినఅనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ఐఆర్‌ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని తెలిపారు. రిసెప్షన్ డ్యూటీలో ఉన్నవారు ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ స్టేషన్‌కి వస్తే న్యాయం జరుగుతుంది అనే విధంగా విదులు నిర్వహించాలని తెలియజేసారు. నేర పరిశోధనలో ఇన్వెస్టిగేటివ్ అధికారి సాక్షాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవరించాలని తెలియచేసారు. నేర పరిశోధనలో ఇన్వెస్టిగేటివ్ అధికారి సాక్షాదారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని, విపిఒ (గ్రామ పోలీస్ అధికారి) గ్రామంలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్ అధికారికి తెలియచేయాలని బాధిత వ్యక్తులు ఫిర్యాదు నిమిత్తం పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారి సమస్యను విని వారికి న్యాయం చేస్తాం అనేనమ్మకం కలిగేలా ప్రవర్తించాలని ఎస్పీ పోలీస్ అధికారులకు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో గల నమోదు కాబడని, వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని పోలీస్ ఉద్యోగం అనేది బాధ్యతతో కూడుకున్నదని క్రమ శిక్షణతో ఉద్యోగం చేయాలనీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ములుగు రవీందర్ సిఐ ములుగు శంకర్ ఎస్సై వెంకటాపుఊర్ సతీష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## కేరళ వర్క్ షాపుకు ములుగు సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్శం రాజు



ములుగు, జూలై 30, ప్రభాతవార్త : కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విద్యా ప్రణాళిక మరియు పరిపాలనలో కెపాసిటీ బిల్డింగ్, పరిశోధన మరియు కన్సల్టెన్సీ అనే అంశంపై తిరువనంతపురం , కేరళ లో నిర్వహించబడుతున్న ఐదు రోజుల వర్క్ షాప్ కి తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్నటువంటి నలుగురి బృందంలో ముగ్గురు స్టేట్ కో ఆర్డినేటర్‌లు కాగా ములుగు జిల్లాలో నుండి సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్శం రాజు ఒకరు ఉన్నారు. ఈ సందర్భంగా అర్శం రాజు మాట్లాడుతూ ఈ వర్క్ షాపులో విద్యా ప్రణాళికలు, నిర్వాహకులకు వారి నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని పెంపొందించడానికి శిక్షణను అందించడం, విద్యా ప్రణాళిక మరియు పరిపాలన యొక్క వివిధ రంగాలలో పరిశోధనలు నిర్వహించడం, విద్యా విధానాల రూపకల్పన మరియు విశ్లేషణలో సహాయం, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు కన్సల్టెన్సీ సేవలను అందించడం, విద్యకు సంబంధించిన డేటాను సేకరించడం, విశ్లేషించడం, ప్రచారం చేయడం ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడానికి అంతర్జాతీయ సంస్థలు మరియు సంస్థలతో సహకార ప్రాజెక్టులు మరియు మార్పిడిలో పాల్గొనడం జరుగుతుందని వివరించారు. ఈ లక్ష్యాలు భారతదేశంలో మరియు వెలుపల విద్యా వ్యవస్థల నాణ్యత మరియు సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో నిపా దోహదపడుతుందని రాజు తెలిపారు.



# ములుగు జిల్లా మొదలైన సిఎంఆర్



సిఎస్‌కి 20 శాతం బియ్యం సరఫరా

మరీ మిగతా 20 శాతం పరిస్థితి ఏంటి ?

**ములుగు, జూలై 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో రైస్ మిల్లర్లు ఎట్టకేలకు కస్టం మిల్లింగ్ రైస్ ప్రారంభించారు. సిఎంఆర్ బియ్యాన్ని సివిల్ సప్లై కార్పోరేషన్ తీసుకునేందుకు సుముఖంగా ఉండటంతో జిల్లాలోని రైస్ మిల్లర్లు మిల్లింగ్ ప్రారంభించారు. అయితే కేవలం 20 శాతం మాత్రమే తీసుకునేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో మిల్లర్లు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. అయితే ఇంకా 20 శాతం సిఎంఆర్ ఎఫ్‌సిఐకే పెట్టాలని అంటుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 60 శాతం ఎఫ్‌సిఐకి సిఎంఆర్ పెట్టగా ప్రస్తుతం ఇరవై శాతం సిఎస్‌సికి పోను మిగతా ఇరవై శాతం ఎఫ్‌సిఐకే పెట్టాలని అధికారులు పేర్కొంటున్నారు. ములుగు జిల్లా లో జలాశయాలు అనేకం ఉండటంతో అత్యధికంగా వరి ధాన్యం పండుతుంది. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లర్లకు సరఫరా చేయగా, ఎఫ్‌సిఐ కారణంగా మిల్లింగ్ ఆలస్యమైంది. సిఎంఆర్ ప్రారంభం నుండి హమాలీల కొరత, ఓ కారణమైతే ఎఫ్‌సిఐకి పంపించిన బియ్యంను రకరకాల కొర్రీలు పెట్టి మిల్లర్లను ఇబ్బందులకు గురిచేశారు. అలాగైన ములుగు జిల్లాలో మిల్లర్లు సుమారు 60 శాతం ధాన్యంను మిల్లింగ్ చేశారు. ఎఫ్‌సిఐ కొర్రీల కారణంగా ఇక బియ్యం మర ఆడించలేమని, బియ్యం రిజెక్ట్ అయితే బండికి రూ 80 వేల వరకు నష్టపోవాల్సి వస్తుందని మిల్లింగ్ నిలిపి వేశారు. ఇదే విషయాన్ని రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ కాటగడ్డ ములుగు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీ కి రాత పూర్వకంగా వివరించారు. మిగిలిన 40 శాతం ధాన్యం సిఎస్‌సి కేటాయించాలని, అప్పుడే తాము సిఎంఆర్ చేయగల్గుతామని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో స్పందించిన అడిషనల్ కలెక్టర్ చొరవ తీసుకొని సివిల్ సప్లై కార్పోరేషన్ సంస్థకు బియ్యం పెట్టేందుకు అనుమతించారు. దీనితో రైస్ మిల్లర్లు తిరిగి మిల్లింగ్ ప్రారంభించారు.

# మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే కౌషిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

అసెంబ్లీలో దిగజారుడుగా మాట్లాడటం ఏంటి

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్

*ములుగు, జూలై 30, ప్రభాతవార్త :*

తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా మంత్రి సీతక్కపై అవాకులు చివాకులు పేలిన ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డి వెంటనే ఆమెకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో సభా మర్యాద లేకుండా ప్రవర్తించడం అతని మానసిక స్థితి బాగు లేదనడానికి నిదర్శనం అని అతనిని పిచ్చాసుపత్రికి పంపించడం మంచిదని తెలిపారు. అడవి బాట నుండి ప్రజా సమస్యల మీద పోరాడి ప్రజలకు ఇంకెన్నో మంచి పనులు చేయాలని ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కోసమే నిత్యం పోరాటం చేస్తూ ఇంత ఉన్నత స్థాయికి ఎదిగిందని ఆయన అన్నారు. అలాంటి వ్యక్తి మీద ఎవరి మెప్పుకోసం అసెంబ్లీలో దిగజారి మంత్రి సీతక్కను విమర్శించడం సరికాదని కత్తెరపల్లి భాస్కర్ తెలిపారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క గురించి తెలుసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిఎడల తెలంగాణ ప్రజలు నిన్ను క్షమించరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆరె విజెందర్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు జన్ను రవి, ఫిషరీస్ జిల్లా చైర్మన్ కంబాల రవి, నాయకులు బోడరఘు,ధరావతు సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏం జరిగినా ప్రభుత్వందే బాధ్యత

పోలీసులకు ప్రభుత్వంపై కస్సు బుస్సు అంటున్న మావోలు

పాలక పక్షం ప్రజా ప్రతినిధులను వదిలి పెట్టం

పోలీసులకు పట్టుబడిన మావోయిస్టు సభ్యులను బేషరతుగా వదిలిపెట్టాలి

కోర్టులో హాజరు పరచకపోతే ప్రజా కోర్టులో శిక్ష తప్పదు

జెడిఎంబ్ల్యూపి ఏరియా కార్యదర్శి వెంకటేష్ హెచ్చరిక



*మేడారం, జూలై 30, ప్రభాతవార్త:*

ప్రజాసమస్యల కోసం, భూమి కోసం, భుక్తికోసం పాటు పడుతున్న మావోయిస్టులపై ప్రభుత్వం పాశవిక దాడులను చేయిస్తుందని మావోయిస్టు పార్టీ మండిపడింది. రెండు రోజుల క్రితం గోదావరి తీర ప్రాంతంలో మావోయిస్టు సభ్యులు ముగ్గురు పోలీసులకు పట్టు బడి ఉన్నారని, వారి ఆచూకి తెలపడంలేదని పేర్కొన్నారు. పట్టుకున్న మావోయిస్టు సభ్యులకు హాని తలపెట్టకుండా బేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏటూర్‌నాగారం మహదేవ్‌పూర్ కార్యదర్శి వెంకటేష్ పత్రికలకు లేఖ విడుదల చేశారు. అందులో పలు అంశాలను సూచించారు. ఏమి జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం ఉక్కు పాదం మోపుత అణచివేస్తుందనాన్నరు. పోలీసులను ఉసి గొలుపుతూ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధానాలను తగ్గించకపోతే ఊరుకునేది లేదని కస్సు బుస్సు మన్నారు. పోలీసులకు పట్టుబడిన మావోయిస్టు సభ్యులను బేషరత్‌గా విడుదల చేయాలన్నారు. కోర్టులో హాజరు పరచకపోతే ప్రజా కోర్టులో శిక్ష తప్పదన్నారు.

# ఆశల పల్లకిలో హస్తం నేతలు

-నామినేటెడ్ పదవుల కోసం నేతల ఆరాటం
-ఎమ్మెల్యే అభయం ఎవరికో
-ఎమ్మెల్యే చుట్టూ చక్కర్లు కొడుతున్న ఆశావాహులు

పరకాల-ప్రభాతవార్త:

ఆశల పల్లకిలో హస్తం నేతలు ఊరేగుతున్నారు.పది సంవత్సరాలుగా పదవులు లేక డీలపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక్కసారిగా రాష్ట్రంలో పార్టీ అధికారం లోకి రావడంతో మాకు మంచి రోజులు వచ్చాయని త్వరలోనే మాకందరికీ పదవులు వస్తాయన్న కొత్త ఆశతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీకి అండగా నిలిచి ప్రజల తరపున పోరాటం చేసిన పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన పార్టీ నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురు చూస్తున్నారు.నియోజకవర్గంలోని ద్వితీయ శ్రేణి నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎమ్మెల్యే ఆశీర్వాదం కోసం చుట్టూ చెక్కర్లు కొడుతున్నారు.పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా తాము పని చేసిన విషయాలను ఎమ్మెల్యేకు వివరిస్తున్నారు.నామినేటెడ్ పదవులు తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్టు కోసం



ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు.రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మన్ పదవులతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి, పరకాల మార్కెట్ కమిటీలు ఉన్నాయి.చైర్మన్ పదవులు వైస్ చైర్మన్, డైరెక్టర్, ఆలయ పాలక మండలి నియామకాల కోసం ఎదురుచూస్తున్నారు.వీటి కోసం పదుల సంఖ్యలోనే చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం ఆశావాహులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సుల కోసం తహతహలాడుతున్నారు. పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోసం ఎమ్మెల్యే ఆశీస్సుల కోసం చెక్కర్లు కొడుతున్నారు.తమకంటే తమకే పదవి కావాలని ప్రాదేయపడుతున్నారు.మార్కెట కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ల కోసం పోటీ తీవ్రంగానే ఉంది.ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అభయం కోసం పార్టీ నాయకులు తిరుగుతున్నారు. నామినేటెడ్ పదవుల కోసం నాయకులు కార్యకర్తలు సందిగ్ధంలో ఉన్నారు. పరకాల కాంగ్రెస్ పార్టీలో నాయకులు రెండు వర్గాలుగా ఉండడంతో ఎవరి అనుచరులు నామినేటెడ్ పదవులు దక్కుతాయో వేచి చూడాల్సిందే.

### మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో రాజిరెడ్డి..

పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఓసి జనరల్ రిజర్వ్ కావడంతో సంబంధిత వర్గాలకు చెందిన నాయకులు స్థానిక,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సుల కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.సీనియర్ల మద్దతు కూడా గట్టడంతో పాటు తాము పార్టీకి చేసిన సేవలను గుర్తు చేస్తున్నారు.పరకాల మార్కెట్ కమిటీ కోసం కరుడు గట్టిన కాంగ్రెస్ వాది పరకాల పట్టణానికి చెందిన చందుపట్ల రాజిరెడ్డి విశ్వయత్నం చేస్తున్నారు.ఇప్పటికే రేవూరి ప్రకాష్ రెడ్డిని కలిసి బయోడేటా సహితం అందజేశారు.సీనియర్ల చేత ఎమ్మెల్యేకు సిఫారసు సహితం చేయిస్తున్నారు. కరుడు గట్టిన కంగ్రెస్ వాదిగా తనకు అవకాశం కలిపించాలని రాజిరెడ్డి కోరుతున్నాట్లు సమాచారం. పార్టీని నమ్ముకుని ఇటీవల జరిగిన శాసనసభ,పార్లమెంట్ ఎన్నికలలో పని చేయడం జరిగిందని ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వీరితో పాటు మరో వ్యాపారి సహితం రంగంలో ఉన్నట్లు సమాచారం. శాసనసభ సమావేశాలు అనంతరం మార్కెట్ కమిటీ పాలక వర్గ నియామకం జరపాలన్న ఆలోచనలో ఎమ్మెల్యే ఉన్నారు.మొత్తం మీద మార్కెట్ కమిటీ పాలక వర్గానికి త్వరలో తెర వీడనున్నట్లు సమాచారం.

# వరంగల్ వన్ డిపోలో ప్రమాదరహిత వారోత్సవ ముగింపు వేడుకలు

-విధి నిర్వహణలో అప్రమత్తతో ఉండండి
-వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ప్రభాతవార్త-బాలసముద్రం:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వహిస్తున్న ప్రమాదరహిత వారోత్సవాల ముగింపు వేడుకలు మంగళవారం వరంగల్ 1 డిపోలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విచ్చేశారు.డ్రైవర్లకి అవగాహన కలిగించడానికి ప్రమాదాలు నివారించడానికి తేదీ 24.07.24 నుండి 30.07.24 వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ రోజు ఫెలిసిటేషన్ డే లో భాగంగా అత్యధిక సర్వీస్ కలిగి ఉండి యాక్సిడెంట్ ఫ్రీ రికార్డు ఉన్న డ్రైవర్స్ ని రీజినల్ లెవెల్‌లో ముగ్గురిని మరియు ప్రతి డిపో నుంచి ముగ్గురిని మొత్తం 30మందిని ముఖ్య అతిథి వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా సత్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రోడ్డుమీద వాహనం నడుపుతున్నాప్పుడు అతి జాగ్రత్తగా వాహనాన్ని నడపాలని బస్సులోని 50మంది ప్రయాణికుల జీవితాలు వారి సేఫ్టీ డ్రైవింగ్ మీద ఆధారపడి ఉన్నాయని చెప్పారు.ఏ



ఉద్యోగి అయినా తన చేసే ఏ పని అయినా అత్యంత శ్రద్ధతో చేయాలని అందులో ముఖ్యంగా ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఉద్యోగము చాలా అప్రమత్తతతో ఉండి నిర్వహించాల్సిన ఉద్యోగం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ విజయభాను, డిప్యూటీ ఆర్‌ఎం (వో) కె భాను కిరణ్, డిప్యూటీ ఆర్‌ఎం(ఎం) మాధవరావు, రీజియన్‌లోని 9డిపోల డిపో మేనేజర్లు,అవార్డు గ్రహీతలైన 30మంది డ్రైవర్లు, సూపర్వైజర్లు ఇతర ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి కృషి

-మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల, జులై 30, ప్రభాతవార్త

పరకాల పట్టణ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు.మంగళవారం మున్సిపల్ 14వ వార్డులో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అసంపూర్తిగా మిగిలిన గండ్ర వాడ సీసీ రోడ్డు పనులతో శ్రీ చెన్నకేశవ ఆలయం దగ్గర నిలిచి ఉన్న వర్షపు నీటితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా బ్రహ్మణ వాడ ప్రజలకు తాత్కాలిక పరిష్కారం కోసం స్థానిక కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మున్సిపల్ నరసింహను సంప్రదించగా పరిశీలించారు.వార్డులో శ్రీ చెన్నకేశవ ఆలయం దగ్గర నిలిచి ఉన్న వర్షపు నీటిని శాశ్వత పరిష్కారం కోసం పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహాయ సహకారాలతో పరకాల మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.రానున్న రోజుల్లో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.అనంతరం కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.వార్డు పరిధిలోని వర్షపు నీరు నిలిచిపోయి రాకపోకలు ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు తన దృష్టికి తీసుకురాగా చైర్మనన కమిషనర్ల సహకారంతో సిబ్బందితో నీటిని తొలంగిచామన్నారు.ఈ కార్యక్రమంలో సానిటైజేషన్ ఇన్స్పెక్టర్ సురేష్, మున్సిపల్ కౌన్సిలర్ బండి రాణి సదానందం గౌడ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆశాలు ముందస్తు అరెస్ట్

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

మండల పరిధి గ్రామాల్లోని ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లు హైదరాబాదులో జరిగే ధర్నాకు హాజరయ్యే మండల పరిధి గ్రామాల్లోని ఆశా వర్కర్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం తెల్లవారు జామున ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు ఆశ వర్కర్‌ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో అందే సునీత, పారిజాత, శోభ, వసంత, సంగీత, స్వరూప, రాణి తదితర ఆశ వర్కర్లను అరెస్టు చేశారు.

# భావి తరాల భవిష్యత్తుపై అవగాహన సదస్సు

-సీఐ సత్యనారాయణ రెడ్డి

ప్రభాతవార్త-సుబేదారి:



హనుమకొండ సుబేదారి పిఎస్ పరిధిలోని నక్కలగుట్ట శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సొసైటీలో జరిగే సైబర్ క్రైమ్, గుడ్ టచ్, బాడ్ టచ్..ఆపదలో దయాల్ 100, మైనర్ డ్రైవింగ్ తదితర సోషల్ మీడియా విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సుబేదారి ఎస్సై ఘాలిబ్, పిసి అశోక్, పీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ సందర్భంగా ముందస్తు అరెస్టు

కేతేపల్లి, జులై 30,ప్రభాతవార్త:



కేతేపల్లిలో ఆశా, గ్రామపంచాయతీ కార్మికుల ఛలో హైదరాబాద్ సందర్భంగా ముందస్తు అరెస్టు చేసి నిర్బంధించారు. అయిన వారు పోలీస్ స్టేషన్‌లోనే కార్మికుల సంఘాల నాయకులు ఆదిమల్ల సుదీర్, గండమల్ల ఆశీర్వాదం, ఎడాకుల కోటయ్య, మందాసు సైదులు, కోట లక్ష్మి, మట్టి సునీత పద్మ మంజులు నిరసన వ్యక్తం చేశారు.

# వినియోగ వస్తువులపై విద్యార్థులకు అవగాహన

నార్కట్‌పల్లి, జులై 30 ప్రభాతవార్త

వినియోగదారులు వస్తువులపై పూర్తి స్థాయి అవగాహనతో కల్తీ సరుకులను గుర్తించి వాటి పట్ల జాగరూకతతో వస్తువులను కొనుగోలు చేయాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు.మంగళవారం నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వినియోగదారులు హక్కులు బాధ్యతలు, వినియోగదారు వస్తువుల ప్రమాణాల వంటి విషయాలపై అవగాహన కల్పించి అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేశారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషకాలను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సభ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సరయూనదిలో జనగామ జిల్లావాసి గల్లంతు

మొదటి పేజి తరువాయి

అయోధ్యలో సరయూ నది ఘాట్‌వద్ద జరిగిన ప్రమాదంలో జనగామ జిల్లాకేంద్రానికి చెందిన ఓ బాలిక వరదనీటిలో కొట్టుకపోయిన సంఘటన సోమవారం ఉదయం నెలకొంది. బాదిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. జనగామ పట్టణంలోని గీతానగర్ వాసులైన తాళ్లపల్లి నాగరాజు కుటుంబ సభ్యులు రెండురోజుల క్రితం అయోధ్యలోని రామమందిరం తోపాటు స్థానికంగా ఉండే ఆలయాలను సందర్శించేందుకు వెళ్లారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 8గంటలకు సరయూ నది లక్ష్మణ్‌ఘాట్‌కు వెళ్లారు. ఓంసాయి ఫంక్షన్‌హాల్ యజమాని తాళ్లపల్లి నాగరాజు కుటుంబ సభ్యులు, భారీ వర్షాల నేపథ్యంలో పైన నుంచి ఒక్కసారిగా వరద నీటిని వదలడంతో ఘాట్‌పైకి వరద దూసుకవచ్చిందని దీంతో వీరిలోని ఐదురుగు నీటిలో పడిపోగా నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారని, తేజస్వీని అనే బాలికమాత్రం వరదనీటిలో కొట్టుకపోయిందని తెలిపారు. నిన్న ఉదయం నుంచి ఎంత వెతికినా బాలిక తేజస్వీని ఆచూకి తెలియలేదన్నారు. ఈవిషయమై కేంద్రమంత్రి బండి సంజయ్‌తో బీజేపీ జనగామ జిల్లా





అధ్యక్షులు దశమంత్‌రెడ్డి తెలియచేయగా వెంటనే స్పందించి అధికారులకు, యుపీసీఎం కార్యాలయంలో ఈవిషయమై చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ బాలిక తండ్రి తాళ్లపల్లి నాగరాజును ఫోన్‌లో పరామర్శించి యుపీ అధికారులను తక్షణమే గాలింపు చర్యలు చేపట్టి సహాయం చేయాల్సిందిగా కోరినట్లు తెలియచేశారు. కాగా, బాలిక గల్లంతై 24గంటలు గడుస్తున్నా ఇంకా బాలిక ఆచూకి తెలియకపోవడంతో కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు ఇప్పటికీ లక్ష్మణ్ ఘాట్ వద్దే ఉండిపోయారు.

# వెదురుతో వెయ్యి ఉపయోగాలు

**-బ్యాంబు సాగు రైతులకు ప్రొత్సాహక రాయితీలు**

**-జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న**

*మహబూబాబాద్,జూలై30,ప్రభాతవార్త*

బ్యాంబు(వెదురు)సాగుతో వెయ్యి ఉపయోగాలు ఉన్నాయని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ వెదురు సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రొత్సాహక రాయితీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో 23జాతులకు చెందిన 136రకాలైనా దేశీయ, విదేశి వెదురు రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇది ఆకురాల్చు, సతత హరిత మొక్కగా ప్రసిద్ధి అన్నారు. ఈ మొక్క ఒక లీటరు నీటిని తీసుకొని 6.6గ్రాముల కలప ఇస్తుందన్నారు. వెదురు సాగుతో కులవృత్తులకు సైతం ఎంతో మేలు జరుగుతుందన్నారు.

**-వెదురు సాగు వలన లాభాలు:**

వెదురు సాగు వలన అన్ని రకాల నిర్మాణ రంగాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యమ్నాయంగా వెదురుతో వెయ్యి రకాల పరికరాలు తయారు చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించు కోవచ్చన్నారు. వెదురు కలపను నౌకాశ్రాయంలో, ఇస్రో శాటిలైట్ ప్రయోగాలలోను దీనిని వాడుతారన్నారు. ఐదవ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరానికి రైతుకు ఎకరాకు 35నుండి 40టన్నుల దిగుబడి వస్తుందన్నారు. దీని ద్వారా 20వేల యూనిట్ల విద్యుత్, 3వేల కిలోల బొగ్గు, 6వేల లీటర్ల ఇథనాల్, 3వేల కేజిల బయోగ్యాస్, 9వేల





కేజిల పేపర్, 30వేల కేజిల ఆక్సిజన్, 3వేల కేజిల అగరబత్తిఉ, 6వేల కేజిల ఫర్నిచర్ పొందవచ్చున్నారు. ఈ పంట సాగు ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. ఈ వెదరు సాగు ద్వారా భూతా పానికి కారణమైన కార్బన్‌డైఆక్సైడ్‌ను వాతావరణం నుండి తొలగించ వచ్చని తద్వారా మెలైన పర్యావరణ పరిస్థితులు నెలకొంటాయన్నారు.

**-ప్రభుత్వం ద్వారా రైతుకు వచ్చే రాయితీలు:**

వెదరు పంట సాగు ఎకరానికి మొదటి సంవత్సరం రూ.10వేలు, రెండవ సంవత్సరం రూ.6వేలు, మూడవ సంవత్సరం రూ.4వేల చొప్పున మొత్తం రూ.20వేల రాయితీ లభిస్తుందన్నారు. రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తూ అధిక లాభాలు పొందాలని వారు కోరారు. వెదరు సాగుపై ఆసక్తి ఉన్న వారు జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులు దరఖాస్తు చేయు విధానంగా అవగాహన కల్పించాలి

**-ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజన్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలకు విద్యార్థులు దరఖాస్తు చేయువిధంగా అవగాహన కల్పించాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజన్ తెలిపారు. ఇంటింటా ఇన్నివేషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి రాష్ట్ర ఇన్నివేషన్ సెల్ ఆవిష్కరణలు కోరిన అంశంపై మంగళవారం తన కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను వినియోగించేందుకు ఇదొక చక్కటి అవకాశమని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు సంక్షేమ శాఖల విద్యార్థులు ఆవిష్కరణలు తయారు చేయాలని సూచించారు. ఎలాంటి వయోబేధం లేదని చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మన చుట్టు పక్కల ఉన్నటువంటి సమస్యలని ఇన్నోవేషన్‌గా తీర్చిదిద్దాలనుకునేవారికి ఇదొక చక్కటి అవకాశమని, ప్రభుత్వం కూడా



ప్రోత్సాహకాలు అంది స్తుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా కో ఆర్డినేటర్ జాడి నరేందర్ 9440411878కు కాల్ చేయాలని ఆయన సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై30,ప్రభాతవార్త*



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని జగ్జీవన్‌రావ్ కాలనీ బెస్తబజార్ యుపిఎస్‌సి నందు ఏర్పాటు చేసిన వైద్య శిభిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల చుట్టూప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. మురికి గుంతలలో తిమోపాస్, బ్లీచింగ్ ఫొడర్ చల్లినట్లు తెలిపారు. వైద్యశిభిరంలో 42మందిని పరీక్షించి ఉచితంగా మందులను ఇవ్వడం జరిగిందన్నారు. జ్వరం వచ్చిన ముగ్గురికి మలేరియా పరీక్షలు నిర్వహించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాదులను అరికట్టడంలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, ఏఎన్ఎం పద్మావతి, మమత, ఆశా వర్కర్ జనని, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సమస్యల లోగిళ్లలో నూతన పంచాయతీలు

**-నూతన పంచాయతీల్లో నిధుల కొరతతో ఇబ్బందులు**

**-వసూలు కాని ఇంటిపన్నులు, అరకొర నిధులతో ప్రజల అవస్థలు**

*మరిపెడ,జూలై30,ప్రభాతవార్త*



500జనాభా కలిగిన తండాలను నూతన గ్రామపంచాయతీలుగా మార్చాలనే దశాబ్దాల కలను నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకే దక్కింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హామిలకే పరిమితమైంది తప్పా నూతన పంచాయతీల ఏర్పా టుకు నోచు కోలేదు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత సిఎం కేసిఆర్ నూతన పంచాయతీల ఏర్పా టుకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10,12పంచాయతీలు ఉండగా తండాలు, గూడాలను కలిపి ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్తగా 676పంచాయతీలను ఏర్పాటు చేశారు. అత్య ధికంగా మహబూబాబాద్ జిల్లాలో 461, అత్యల్పంగా ములుగు జిల్లాలో 676పంచాయతీలను ఏర్పాటు చేశారు. మరిపెడ మండలంలో గతంలో 24గ్రామపంచాయతీలు ఉండగా నూతనంగా 24పంచాయతీలను ఏర్పాటు చేయగా మొత్తం 44పంచా యతీలను ఏర్పాటు చేశారు. వీటికి సరిపడా నిధులు లేక పోవడంతో గ్రామ ప్రజలతో పాటు తండావాసులు సతమతమవుతున్నారు. కనీసం పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొంది. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం నుండి నిధులు తక్కువగా రావడంతో గ్రామాల అభివృద్ధి సమృద్ధిగా సాగక సమస్యల లోగిళ్లలో ప్రజలు సతమత మవుతున్నారు. మా తండాల్లో మా రాజ్యం, మా గూడాల్లో మా రాజ్యం అనే నినాదాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారం చేశారని అనడంలో అతిశయెక్తి లేదు. నూతన పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండడం వలన నిధులు తక్కువగా రావడంతో అభివృద్ధి కుంటుపడుతుందని చెప్ప వచ్చు. త్వరలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాత టీఆర్ఎస్ సర్పంచ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సర్పంచ్ పదవికి పోటీ పడు తున్నారు. చిన్నచిన్న గ్రామపంచాయతీల్లో నువ్వా నేనా అనే రీతిలో పంచాయతీ పోరు హోరాహోరిగా సాగనుంది.

## గ్యాస్ రాయితీ రాక ఇబ్బందులు

*పరకాల,జులై 30, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ఫలాలు చాలా మందికి అందటం లేదు.గృహజ్యోతి పథకంలో భాగంగా రూ.500లకే వంట గ్యాస్ సరఫరా చేస్తామని ప్రకటించారు.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు తమ ఖాతాలలో డబ్బులు జయ కాలేదని బ్యాంకుల చుట్టూ గ్యాస్ ఏజన్సీల చుట్టూ తిరుగుతున్నారు.వాస్తవానికి గ్యాస్ తీసుకున్న వారం 10రోజులలో లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావాల్సి ఉంది.పరకాల మున్సిపల్,మండలంలోని 10 గ్రామ పంచా యతీలలో రూ.500గ్యాస్ సిలిండర్ సబ్సీడీ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. పురపాలక సంఘం,మండల అభివృద్ధి కార్యాలయంలో ఇప్ప టికి రెండు దఫాలు దరఖాస్తు చేశామని అధికారులు స్పందించి తమ ఖాతా లలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని లబ్దిదారులు కోరతున్నారు.

# జిల్లాలో రెండువిడతల్లో రూ.330కోట్ల రుణమాఫీ

**- ఆనందోత్సవాల్లో రైతన్నలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా వ్యాప్తంగా రెండువిడతల్లో మొత్తం రూ.330కోట్ల రుణమాఫీ జరిగినట్లు జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండోవిడత రైతురుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటుచేయగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనేపథ్యంలో జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా రెండో విడత రైతురుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతీ రైతుకు రుణ మాఫీ వర్తిస్తుందని పేర్కొన్నారు. రైతులు అధైర్యపడవద్దని, రైతులకు రుణ మాఫీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకో వాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. రైతుల వివరాలతో క్లస్టర్‌ను రూపొందించు కోవాలని, బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, అదేవిధంగా రైతులు కూడా బ్యాంక్, వ్యవసాయశాఖ అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈనెల 18న మొదటి విడతలో జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లోని పన్నెండు మండ లాల వారీగా 26,374మంది రైతులకు గాను ర.149.35 కోట్లరుణమాఫీ చేయడం జరిగిందని, అలాగే రెండవ విడతలో 17,419మంది రైతులకు గాను రూ.180కోట్లరుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రెండు విడతల్లో మొత్తం రూ.330కోట్ల రుణమాఫీ జరిగిందని కలెక్టర్ వివరించారు.



**- ఆనందం వ్యక్తం చేసిన రైతన్నలు..:**

రెండోవిడత రుణమాఫీలో భాగంగా జిల్లా కలెక్టర్ సమక్షంలో రైతులు ఆనందతో తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. నర్మెట మండలం కన్నెబోయిన గూడెం గ్రామానికిచెందిన రైతు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు రుణమాఫీ వలన ఎంతోసంతోషం వ్యక్తం చేస్తు న్నారని, చిన్నసాంకేతిక సమస్య రావడంతో కలెక్టర్‌కు వివరించగా వెంటనే తగిన చర్యలు చేపట్టాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన రైతు సిద్దమల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వం అను కున్న సమయంలో రైతురుణమాఫీ జరగడం సంతోషదాయకమని, ముఖ్య మంత్రి, ఉపముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి అదేవిధంగా జిల్లా కలెక్ట ర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రైతులకు రుణమాఫీ చెక్కును అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ అందచేశారు. కార్యక్రమంలో డీఏవో వినోద్‌కుమార్, ఆర్డీవో కొమురయ్య, డీసీఓ రాజేందర్‌రెడ్డి, ఎల్డీఎం శ్రీధర్, బ్యాంకర్లు, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దృష్టి పేదల ఇండ్లపైనేనా, బహుళ అంతస్తులు పట్టవా ?

**గూడు కోసం అపుడు నాయకులు.. ఇపుడు బల్దియా**

**ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వినతి**

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, జులై 30, ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు, భద్రకాళి చెరువు పరివాహక ప్రాంతాల్లో దాదాపు 30 ఏండ్లుగా అనేక మంది నిరుపేదలు గూడును ఏర్పరచుకని రోజువారీ వేతనాలతో జీవనం సాగిస్తున్నారు. నగరంలో ఏ మూల కాస్తా స్థలం కొందామన్నా లక్షలు వెచ్చించాల్సిందే. ఇందుకు భయపడి కొంతమంది నిరుపేదలు స్థానిక నాయకులు ఇతర పార్టీల వారిని ఆశ్రయించి ముంపు ప్రాంతాలైన సరే అని నిరుపేదలు గుడిసెలు వేసుకుని స్తోమత కలిగి వారు ఇండ్ల నిర్మాణాలు చేపట్టి ప్రతిసంవత్సరం వర్షాకాలంలో జీవన పోరాటం సాగిస్తున్నారు. ఇందులో కొంతమందికి గత ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది. వీరు వారి నివాస గృహాలకు అందరి లాగే కరెంట్ బిల్లులు, ఇంటి పన్ను, నల్లా పన్ను కూడా చెల్లించి సొంత ఇంట్లో ఉన్నామని గుండెనిబ్బరంతో జీవనం సాగిస్తున్నారు. ఈ స్థలాల కోసం,




ఇండ్ల నిర్మాణాల కోసం స్థానిక నాయకుల నుంచి ఇతర పార్టీ నాయకుల వరకు వారితో ఎన్నో పడరాని పాట్లు పడ్డామని స్థలాల పేరు మీద కొంతమంది వేల రూపాయలు నుంచి లక్షలు చెల్లించి సొంతం చేసుకున్నాక కూడా ఇండ్ల నిర్మాణాల వరకు కొంతమంది స్థానిక నాయకులతో పాటు బల్దియా సిబ్బంది కూడా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వంలో స్థానిక నాయకుల నుంచి అధికారులు, ఇతర పార్టీ నాయకుల



వరకు దోపిడీ అంతా ఇంతా కాదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మళ్లీ ఇపుడు ఈ ప్రభుత్వంలో హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని బల్దియా నుంచి హడావిడిగా నోటీసులు పంపించి నాలుగు, ఐదు రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించడం వెనుక అంతర్యం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వాలు ముంపు ప్రాంతాల్లో పేదలకు పట్టాలు ఇవ్వకుండా ఉండాల్సింది. పట్టాలు ఇచ్చిన ప్రభుత్వాలకు ముంపు ప్రాంతాల్లో ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని తెలియదా, పోనీ ముంపుప్రాంతాల్లో నిర్మాణాలు చేపడుతుంటే బల్దియా అధికారుల మొదట్లోనే ఆ నిర్మాణాలపై దృష్టి సారించి నిరోధించలేక పోయారా అని ప్రశ్నిస్తున్నారు. వారి నిస్సహాయను ఆసరా చేసుకుని స్థానిక నాయకులు సిబ్బంది వారి నుంచి డబ్బులు దండుకుని వారిని ప్రోత్సహించి ఇపుడు వారిని గాలికి వదిలేశారని ప్రజలు వాపో తున్నారు. రాజకీయ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్న బడాబాబుల బహుళ అంత స్తులు నిర్మించిన అందులో కొందరికి ఎప్టిఎల్లో కూడా నిర్మాణాలకు అనుమ తించ డంతో పాటు అనుమతులు ఇవ్వడం అంతేకాకుండా విరుద్ధంగా నిర్మా ణాలు చేపట్టిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదని, కనీసం వారికి నోటీసులు కూడా జారీ చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇప్పటికైనా పేదల కోసం పని చేస్తామన్న రాష్ట్ర ప్రభు త్వం, జిల్లా మంత్రులు స్పందించి హైకోర్టులో ప్రభుత్వం తరుపున పేద లకు న్యాయం జరిగేలా చూడాలని, ముఖ్యంగా నోటీసుల ఉప సంహరణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు...

**హనుమకొండ ఏసిపి కే దేవేందర్ రెడ్డి...**

*వరంగల్ క్రైమ్, జులై 30, ప్రభాతవార్త :*

వరంగల్ మహనగరంలో నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని నిందితులు ఎంత వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హనుమకొండ ఏసీపీ కె.దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని వాజ్‌పాయ్ కాలనీలో ముగ్గురు ఇన్స్‌పెక్టర్‌లు, సుబేదారి సిఐ,హనుమకొండ సిఐ, కెయు సిఐలతో కలసి సైబర్ క్రైమ్, మైనర్ బాలురు వాహనాలు నడపటం, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు, డ్రగ్స్, గంజాయి, ఇతర నేరాలు జరుగుతున్నాయా ఎవరైనా అనుమానితుల పట్ల స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని స్థానిక కాలనీ వాసులకు అవగాహన కల్పించి సంబంధించినవి. పత్రాలు లేని వాహనాలు ఉండగా వాటిని సీజ్ చేయడం జరిగింది. కార్డెన్స్ సెర్చ్ నిర్వహించారు. ఎవరైనా అనుమానం కలిగే విధంగా ఉన్నట్లు గుర్తించి నట్లయితే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లకు తెలియపరచాలని ప్రజలకు అవ గాహన కల్పించారు. 15 టూ వీలర్స్, 2 ఆటోలని సీజ్ చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో సుబేదారి ఇన్స్‌పెకటర్ పి.సత్యనారాయణరెడ్డి హన్మకొండ ఇన్స్‌పెక్టర్ వై.సతీష్, యూనివర్సిటీ ఇన్స్‌పెక్టర్ సంజీవ మరియు పదిమంది సబ్ ఇన్స్‌పెక్టర్లు 60 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## భావి తరాలకు భవిష్యత్తు పై అవగాహన సదస్సు

**సుబేదారి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ రెడ్డి**

*వరంగల్ క్రైమ్, జులై 30, ప్రభాతవార్త :*



హనుమకొండ సుబేదారి పిఎస్ పరిధిలోని నక్కల గుట్ట శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు హనుమకొండ సుబేదారి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సొసైటీలో జరిగే సైబర్ క్రైమ్, గుడ్ టచ్, బాడ్ టచ్... ఆపదలో డయల్ 100 మైనర్ డ్రైవింగ్ తదితర సోషల్ మీడియా విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సైబర్ మరియు అన్ని రకాల నేరాలపై పాఠశాల స్థాయి నుండి ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుబేదారి ఎస్ఐ. ఫూలీట్, పిసి అశోక్, పీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల భరిలో జర్నలిస్టులు..!

*నడికూడ,ప్రభాతవార్త:*

రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల భరిలో జర్నలిస్టులు పోటీ చేయ నున్నట్లు తెలుస్తున్న సమాచారం.గ్రామాల్లో త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.గ్రామాల్లో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావాహులు ఇప్పటి నుండే సిద్ద మవుతున్నారు.కొందరు ప్రజలకు దగ్గరయ్యే పనిలో ఉన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లోని కాంగ్రేస్ నాయకుల్లో ఆశలు చిగురి స్తున్నాయి.ఎలాగైనా కాంగ్రేస్ నాయకులే గ్రామాల్లో సర్పంచ్‌లుగా గెల వాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు.కొన్ని గ్రామాల్లో కాంగ్రేస్ నాయకుల్లోనే ఆశా వాహులు సంఖ్య ఎక్కువగా ఉండడంతో కాంగ్రేస్ పార్టీలోనే అంతర్గత పోరు కనపడుతుంది.ఇదిలా ఉండగా సమాజ సేవ చేయడానికి జర్నలిస్టులు సైతం స్తానిక సమరంలో ఉన్నట్లుగా తెలుస్తుంది.నడికూడ మండలంలో ఓ ప్రముఖ పత్రికలో పని చేసే జర్నలిస్టు నడికూడ మండలంలోని ఓ గ్రామంలో సర్పంచ్ పోటీలో నిలబడే యోచనలో ఉన్నట్లు సమాచారం.

## ప్రజల ఫిర్యాదులపై స్పందించాలి...

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



పోలీస్ సిబ్బంది డయల్ 100, 112 నంబర్లకు బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించా లని జయశంకర్ భూపా లపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాల యంలో ఎస్పీ మంగళవారం డయల్ 100, 112 కాల్స్‌పై స్పందన, జిల్లా అధికారులు, సిబ్బంది పని తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి ఈ సందర్భంగా సూచ నలు చేశారు. ఫోన్‌కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని,స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో విజువల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలని చెప్పారు. సమస్యాత్మక, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ఎస్‌హెచ్‌ఓలు తప్పఇసరిగా సందర్శించాలని ఎస్పీ ఆదేశించారు. కాల్స్ వచ్చిన తర్వాత బాధితులను చేరుకునే సమయం తగ్గేలా సమర్థవంతంగా పనిచేయాలని, పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం ఏర్పడుతుందని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు.

# బాలాజీనగర్ నాలాను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జనగామ టౌన్, జూలై 30 (ప్రభాతవార్త):**

ప్రతి వార్డులో పారిశుధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక మూడవ వార్డులోని బాలాజీనగర్‌లోగల నాళాను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్‌భాషా పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మురుగునీరు, వర్షపునీరు ఎక్కడా ఆగకుండా నేరుగా దిగువకు ప్రవహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు పడుచున్నందున



అంటువ్యాధులు ప్రబలకుండా అలాగే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలో ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్నివార్డుల్లో పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మున్సిపల్ సిబ్బంది వార్డులలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సుధ, ఏఈ మహిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీగా కాంగ్రెస్‌పార్టీలో చేరికలు

**పాలకుర్తి, జూలై 30 (ప్రభాతవార్త):**



పాలకుర్తి మండలకేంద్రంలోని బృందావన్ గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన ఆత్మీయ ఆహ్వానం కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఆయా మండలాలు, గ్రామాలకు చెందిన ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందుగా రాజీవ్‌చౌరస్తాలో రైతురుణమాఫీ రెండవ విడత కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో పార్టీ ముఖ్యనాయకులతో ఝాన్సీ రెడ్డి కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఝాన్సీ రెడ్డికి ఘనస్వాగతం పలుకగా దళితరత్న అందెయాకయ్య భారీ గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నలన శ్రీరాములు, మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కారనయదర్శి బైరు భార్గవ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్యగౌడ్, ప్రధానకార్యదర్శి పన్నీరు వెంకన్న, సీనియర్‌నాయకులు పెనుగొండ రమేష్, ధరావత్ సురేష్‌నాయక్, సుంచ సంతోష్, రవీందర్‌రెడినడ, సురేష్, మహిళ అధ్యక్షురాలు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ అధికారుల పొలంబాట

**పాలకుర్తి, జూలై 30 (ప్రభాతవార్త):**



పాలకుర్తి మండలం కొండాపురం, పెద్దతండా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు పొలంబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఘన్‌పూర్ డివిజనల్ ఇంజనీర్ హుస్సేన్‌నాయక్ తెలిపారు. ఈసందర్భంగాపొలంబాట కార్యక్రమంలో పాల్గొని ట్రాన్స్‌ఫార్మర్ గద్దె ఎత్తుపెంచడం, కొత్త ఏబీ స్విచ్‌లు, డామేజ్ అయిన పోల్‌స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు చేసే పనులు పరిశీలించారు. రైతులతో మాట్లాడి మోటార్లకు కెపాసటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులు పొలాల్లో ఉన్నప్పుడు విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారినపడకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాలకుర్తి ఏడీఈ ఆర్ బిజి తిలక్, ఏఈ రణదీర్, ఫోర్‌మెన్ విర్యానాయక్, ఎల్ఐ రామాచారి,జెఎల్ఎం అనిల్, సతీష్ పాల్గొన్నారు.

## జిల్లా నాయీబ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నిక

**జనగామ టౌన్, జూలై 30 (ప్రభాతవార్త):**



జనగామ జిల్లా నాయీబ్రాహ్మణ సేవాసంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం నాయీబ్రాహ్మణ ఎన్నికల జిల్లా అధ్యక్షులు కల్వగూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా అరిగెల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా గజ్వెల్లి రఘుపతి, కోశాధికారిగా కొత్తపల్లి ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా దుంపపల్లి ఆనంద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొత్తపల్లి వెంకటేశ్, గౌరవ అధ్యక్షులుగా మద్దికుంట్ల కృష్ణ, ఆర్గనైజింగ్ మెంబర్‌గా నిమ్మకంటి వీరేశంలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ముదిరాజుల కులస్తుల వినతిపత్రం

**బచ్చన్నపేట, జూలై 30 (ప్రభాతవార్త):**



ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షికి వినతిపత్రం అందచేశారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజులను బీసీ డీ నుంచి ఏ లోకి చేర్చాలని అలాగే తమకు ఇచ్చిన నాలుగు హామీలు, అభయ హస్తంలో పేర్కొన్న హామీ ప్రకారం జీవో 15 అమలు చేయాలని కోరారు. ముదిరాజుల అభివృద్ధికోసం ముదిరాజ్ కోఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ ప్రకటించినందున ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజ్‌సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందిని అరెస్టుచేసిన పోలీసులు

**బచ్చన్నపేట, జూలై 30 (ప్రభాతవార్త):**

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ నిర్వహించిన ఛలో హైదరాబాద్ తరలివెళ్లుతున్న గ్రామపంచాయతీ సిబ్బందిని బచ్చన్నపేట పోలీసులు మంగళవారం అరెస్టుచేశారు. ఎస్ఐ కె.సతీష్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్నారు. అరెస్ట్ అయినవారిలో కారోబార్లు కాళ్ల ప్రభాకర్, కొండల టేకులపల్లిరాజు, సిబ్బంది మహేందర్‌తోపాటు మరికొంతమంది ఉన్నారు. తమ న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం పరిష్కరించాలని ఈసందర్భంగా వారు డిమాండ్‌చేశారు. మల్టిపర్పస్ విధానం రద్దు, కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ప్రభుత్వ నిధుల నుంచే ఎస్‌టీఓ ద్వారా వేతనాలు చెల్లించాలని ఈసందర్భంగా వారు డిమాండ్‌చేశారు.




జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## బీసీ డిక్లరేషన్ అమలుచేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి

**జనగామ కలెక్టరేట్, జూలై 30 (ప్రభాతవార్త):**



కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని మాయమాటలు చెప్పి బీసీలకు అన్యాయం చేస్తుందని జనగామ జిల్లా ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు బాల్నె శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ఓబీసీ మోర్చ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు బాల్నె శ్రీనివాస్‌గౌడ్ జిల్లా కలెక్టరేట్‌లో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్ల ఇన్‌చార్జి ముంగి ధనుంజయ్, భువనగిరి పార్లమెంట్ కో.కన్వీనర్ కొంతం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు చౌదర్‌పల్లి సతీష్, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు రామకోటి, జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్, అసెంబ్లీ కోకన్వీనర్ పిట్టల సత్యం, కార్యవర్గ సభ్యులు బుర్ర తిరుపతి, మండల అధ్యక్షులు లద్దునూరి మహేశ్, పట్టణ అధ్యక్షులు పవన్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ.. రైతు పొలంబాట

**బచ్చన్నపేట, జూలై 30 (ప్రభాతవార్త):**



విద్యుత్‌శాఖ రైతు పొలంబాట కార్యక్రమం సందర్భంగా జనగామ జిల్లా ఎస్ఈ టి.వేణుమాధవ్, డీఈ ఎం లక్ష్మీనారాయణరెడ్డి, ఏడీఈ డి.వేణుగోపాల్, బండ నాగారం, లక్ష్మాపురం గ్రామ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే విద్యుత్‌సంస్థ-లైన్ల ఆధునీకరణ కింద మూడు ఫీడర్లు కేశిరెడ్డిపల్లి, బసిరెడినడపల్లి, పోచన్నపేట ఫీడర్‌లో ఐదుకోట్ల వ్యయంతో మిడిల్‌పోల్స్, డ్యామేజ్‌పోల్స్ లెంత్ సర్వీసులు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు బచ్చన్నపేట సెక్షన్‌లో పనులు జరిగాయని తెలియచేశారు. క్వాలిటీ సప్లయ్‌సేఫ్టీ గురించి మాట్లాడారు. అలాగే అందరూ కెపాసిటర్లు వాడాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, అజయ్‌కుమార్ సబ్ ఇంజనీర్, దీనయ్య లైన్ ఇన్‌స్పెక్టర్, ఈవీఎన్.రెడ్డి లైన్‌మెన్, శివ ఎఎల్ఎం, పరశురాం జెఎల్ఎం, ఆంజనేయులు కట్టర్, రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**పాలకుర్తి, జూలై 30 (ప్రభాతవార్త):**

పాలకురితిన పట్టణంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న డీలరు సలేంద్ర సోమశేఖర్ కుటుంబాన్ని రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా రాష్ట్ర అసోసియేషన్ రూ.3100, జనగామ జిల్లా అసోసియేషన్ రూ.21వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలోరాష్ట్ర అధ్యక్షులు గౌరిశెట్టి మునిందర్, జిల్లా అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు సదానందం, నాళ్ల సోమసుందర్, భూపాలరావు, రాపాక సత్యనారాయణ పాల్గొన్నారు.



# అసాధ్యం అనుకున్న రైతు రుణమాఫీని కాంగ్రెస్ సంకల్ప బలంతో సుసాధ్యం చేసింది

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, జూలై 30,ప్రభాతవార్త*



అసాధ్యం అనుకున్న రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్ప బలంతో సుసాధ్యం చేసిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేసిన ప్రభుత్వంలో భాగస్వామ్యం అవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో రుణమాఫీ చేయడం జరిగిందని జూలై, గస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించింది. జూలై 18న లక్ష లోపు రుణం తీసుకున్న 11.50 లక్షల మంది రైతులకు 6,190 కోట్లు పంపిణీ చేసి మొదటి విడత రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింద న్నారు. రాష్ట్రంలో లక్షన్నర లోపు రుణాలు తీసుకున్న రైతులు 6లక్షల మంది రైతులు వారి కోసం ప్రభుత్వం రూ.7వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఆగస్టు 15 కల్లా రెండు లక్షల రుణమాఫీ అమలు చేయబోతున్నాం. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంఒల రైతు రుణమాఫీ చేయలేదన్నారు. ఈ సందర్భంగా రుణమాఫీ అయిన రైతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వం సంపద నర్సంపేట పట్టణంలోని సర్వే నెంబర్ 121 భూమిని కాపాడాలి

*నర్సంపేట, జూలై 30, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డుకు గల సర్వే నెంబర్ 121 ప్రభుత్వ సంపద భూమిని కాపాడాలని దళిత ప్రజా సంఘాల నాయకులు కల్లపల్లి ప్రణయ్‌దీప్, గుంటి వీరప్రకాష్‌లతో నాయకులందరు నర్సంపేట ఎంఆర్వోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎంఆర్వోతో చర్చలు జరిపి దళిత ప్రజా సంఘాల నాయకుడు, సర్వే నెంబర్ 121కి సంబంధించిన పూర్తి వివరాలు అందించడం జరిగిందని అన్ని విషయాలు పరిశీలించిన ఎంఆర్వో సర్వే నెంబర్ 121లోకి ప్రైవేటు వ్యక్తులు ఎవరు వచ్చినా ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయని ఇట్టి విషయం ఆర్డీవో, కలెక్టర్ దృష్టిలో ఉన్నందున త్వరలో ఏడితో మాట్లాడి హద్దులు నిర్ణయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆగారపు స్వామి, మాదాసి రవి, ఇమ్మడి లల్లి, ఇసాక్, కుమ్మరికుంట్ల శ్రీకాంత్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన అంగన్‌వాడి టీచర్‌కు సన్మానం

*నర్సంపేట జూలై 30, ప్రభాతవార్త*



మండలంలోని గుంటూరుపల్లి అంగన్‌వాడి టీచర్ ఎస్.కే. యాకూబి ఉద్యోగ విరమణ జరిగినందున మాజీ సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి విరమణ అనివార్యమని ఏ శాఖలో ఉద్యోగం చేసినా ప్రజల మన్ననలను పొందాలని అన్నారు.

## భారత తపాలా శాఖ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమం

*నర్సంపేట, జూలై 30, ప్రభాతవార్త*


తపాల శాఖ ద్వారా అందించబడే వివిధ రకాల స్కీమ్‌లను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ కోరారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ యమ్ అశోక్ అధ్యక్షతన నిర్వహించిన డాక్ కమ్యూనటి డెవమ్మెంట్ ప్రోగ్రామ్(డీసీడీపీ) యందు మాట్లాడుతూ మహిళలకు చిన్న పిల్లలకు, అన్ని వర్గాల పౌరులకు తపాలా శాఖ ద్వారా అందించబడే పొదుపు పథకాలు భీమా పథకాలు, ఐపిపిబి బ్యాంకింగ్ ద్వారా అందించబడే అన్ని సేవలను ప్రజలు వినియోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ పోస్ట్‌మాస్టర్ దార్ల రాజేందర్, పిఏ సురేష్, యమ్‌పిడివో శ్రీనివాస్, స్కూల్ హెచ్ఎం రామచంద్రయ్య, అంజన్‌బాబు, సునీత, కారోబార్, శ్రీను, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆవరణంలో క్షుద్ర పూజలు

**-భయాందోళకు గురైన విద్యార్థులు**

*నల్లబెల్లి, జూలై 30, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించి విద్యార్థులను భయాందోళనకు గురిచేసిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం చోటుచేసుకుంది. ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల కథనం ప్రకారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో సిబ్బంది కార్యాలయం ముందు సైన్స్ తరగతి గది ముందు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం పుసుపు, కుంకుమ, కొబ్బరికాయలతో పాటు నిమ్మకాయలను వదిలి క్షుద్ర పూజలు నిర్వహించడంతో పాటు పాఠశాల పై అంతస్తులో గల తరగతి గదిలో తినుబండారాలను చిందర వందరగా విసిరి వేయడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. రోజువారి మాదిరిగానే పాఠశాలను నిర్వహించేందుకు మంగళవారం ఉదయం పాఠశాలకు చేరుకున్న సిబ్బందికి ఈ సంఘటన కనిపించడంతో హవాక్కయ్యారు. విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. దీనిపై విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బంది అవగాహన కల్పించడంతో పాటు మూఢనమ్మకాలను నమ్మకూడదని సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని వారు సూచించారు. అనంతరం పాఠశాల స్వీపర్‌తో క్షుద్రపూజలు చేసిన చోటును శుభ్రం చేయించి తరగతులను ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సంఘటన మండల కేంద్రంలో దావనంలా వ్యాపించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారు ఉపాధ్యాయులను కోరారు.

**-మూఢనమ్మకాలను నమ్మవద్దు: ఎస్ఐ ప్రశాంత్‌బాబు...**

విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలే తప్పా మూఢనమ్మకాలను నమ్మకూడదని స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు విద్యార్థులకు సూచించారు. క్షుద్ర పూజలకు సంబంధించిన విషయం తెలుసుకున్న ఎస్ఐ పాఠశాలకు చేరుకొని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుతం చంద్రమండలానికి ప్రయాణం చేస్తున్న తరుణంలో సైన్స్‌నే నమ్మాలే తప్పా ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు సైబర్ నేరాలకు తావు ఇవ్వకుండా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణాలు ఇవ్వడంలో సొసైటీ నిర్లక్ష్యం

**-మాజీ ఎంపీపీ అశోక్**

*చెన్నారావుపేట, జూలై 30, ప్రభాతవార్త*



అర్హులైన రైతులకు రుణాలు ఇవ్వడంలో చెన్నారావుపేట సహకారం సంఘం నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ ఎంపీపీ జక్కా అశోక్ అన్నారు. సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులకు రుణాలు మంజూరు చేయాలంటూ మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012-13 ఆర్థిక సంవత్సరంలో సంఘంలో కొత్తగా 3786 మంది రైతులు సభ్యులుగా చేరారు అన్నారు. నాటి నుండి నేటి వరకు సంఘంలో రైతులకు కొత్త రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు అప్పట్లోనే రుణాలు ఇచ్చి ఉంటే ఇప్పుడు పంట రుణమాఫీ జరిగేది అన్నారు. సొసైటీలో సుమారు 8కోట్లు రూపాయలు నిల్వ ఉన్న రుణాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. ఎంతోమంది అర్హులైన రైతులకు కొత్త రుణాలు ఇవ్వడంలో సహకార సంఘం జాప్యం చేయడం సరికాదన్నారు రైతు సంక్షేమమే ధ్యేయమని చెప్పే ప్రభుత్వాలు చెన్నారావుపేట రైతుల గురించి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి రైతులకు రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.




**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## నర్సంపేటలో కార్డెన్ సెర్చ్

*నర్సంపేట, జూలై 30, ప్రభాతవార్త*



వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్, ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ఆదేశాల మేరకు మంగళవారం గార్లగడ్డ తండా, రాజుపేట నర్సంపేటలో కార్డెన్ సెర్చ్(కమ్యూనిటీ రీచ్ ప్రోగ్రాం) నిర్వహించారు. దీనిలో భాగంగా గార్లగడ్డ తండాలో 800లీటర్ల గుడుంబా తయారుచేయు పానకం మరియు 15లీటర్ల గుడుంబా, మరియు నెంబర్ ప్లేట్ లేని 15ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అక్కడ తండవాసులను సమావేశపరిచి వారికి సైబర్ క్రైమ్, నార్కోటిక్ గంజాయి గురించి మరియు ట్రాఫికింగ్ డయల్ 100గురించి, 1930 సైబర్ క్రైమ్ గురించి, కొత్త చట్టాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, నర్సంపేట సిపి, దుగ్గొండి సిపి మరియు ఎస్బైజ్ సీఐ, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో మెడికల్ షాపుల తనిఖీ

*నర్సంపేట, జూలై 30, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలో మంగళవారం డ్రగ్ ఇన్స్పెక్టర్లు పలు మెడికల్ షాపులను తనిఖీ చేశారు. హన్మకొండ డిఐ కిరణ్‌కుమార్, భూపాలపల్లి డిఐ పావని, వరంగల్ డిఐ అరవింద్‌కుమార్‌లు పట్టణంలోని ఆసుపత్రికి అనుసంధానంగా నిర్వహిస్తున్న 8 మెడికల్ షాపులను తనిఖీ చేశారు. మెడికల్‌షాపు డ్రగ్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం షాపులు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అని తనిఖీ చేశామని ఆయా షాపులలో నిబంధనలకు విరుద్ధంగా షాపులను గుర్తించి వారికి మెమోలు జారీ చేసి గడువులోగా వివరణ ఇవ్వాలని కోరుతామన్నారు. వరి నుంచి సంతృప్తికరమైన వివరణ రాకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యార్థులు పౌష్టికాహారంతో ఆరోగ్యవంతం

*దుగ్గొండి, జూలై 30, ప్రభాతవార్త*



విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎలగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం తితి యువజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తితి భోజనం తీసుకుంటే శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందన్నారు. చదువులో చురుకుదనం శ్రద్ధ కనబరుస్తారన్నారు. ఉపాధ్యాయులు సుశీల, సంధ్యారాణి, విజయలక్ష్మి, అరుణ, కరుణ, జిమ్మిలాల్, జనార్దన్, మహేష్, అహ్మద్, అజీజ్, మధుసూదన్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతిలేని రూ.22.93లక్షల క్రాకర్స్ సీజ్



*జనగామ టౌన్, జూలై 30 ప్రభాతవార్త :*
ఎలాంటి అనుమతులు లేకుండా, జాగ్రత్తలు తీసుకోకుండా నాలుగు ఐరన్ కంటైనర్లలో ఉన్న ఫైర్ క్రాకర్స్‌ను ఎస్ఐ రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. మంగళవారం సాయంత్రం జనగామ ఎస్ఐ రాజేష్‌కుమార్‌కు అందిన సమాచారం మేరకు జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామపరిధిలోని దారం సత్యనారాయణకు చెందిన అనుగ్రహా ఫైర్ వర్క్స్ షాపులో ఎలాంటి అనుమతులు లేకుండా భద్రత జాగ్రత్తలు తీసుకోకుండా నాలుగు కంటైనర్లలో ఫైర్‌క్రాకర్స్ నిల్వఉంచారని సమాచారం అందడంతో ఎస్ఐ రాజేష్‌కుమార్ కానిస్టేబుళ్లు భాస్కర్, జితేందర్‌లతో కలిసి పరిశీలించగా టిమ్ టిమ్ స్పార్కిల్స్ బాక్స్‌లు (1070) రూ.9.24,247, టీసీఎం క్రాకర్ కాటన్‌బాక్స్‌లు (100) రూ.54,000, టీసీఎం అండ్ ఇతర బాక్స్‌లు (170) రూ.1,02,701, టీసీఎం క్రాకర్స్‌కాటన్ బాక్స్‌లు(215) రూ.97,536, 10సీఎం క్రాకర్స్ కాటన్‌బాక్స్‌లు(100) రూ.50,135, 30సీఎం కాటన్‌బాక్స్‌లు అండ్ (100సీఎం కాటన్‌బాక్స్‌లు) (180) రూ.1,76,233, ఇతర కాటన్‌బాక్స్‌లు(1050) రూ.8,88,328ను పెట్టారని, మొత్తం క్రాకర్స్ కాటన్ బాక్స్‌లు (2885) వాటి మొత్తం విలువ రూ.22,93,177 కలదని తెలిపారు. అనంతరం నాలుగు కంటైనర్లలో ఉన్న ఫైర్‌క్రాకర్స్‌ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. మూడు బిల్డింగ్‌లలో కూడా పరిమితికి మించి ఎలాంటి భద్రత జాగ్రత్తలు తీసుకోకుండా వెంటిలేషన్ లేకుండా ప్రమాదకరంగా ఫైర్‌క్రాకర్స్ పెట్టారని, ఎలాంటి అనుమతులు లేకుండా భద్రత జాగ్రత్తలు తీసుకోకుండా నాలుగు ఐరన్ కంటైనర్లలో ఫైర్ క్రాకర్స్‌ను కలిగి ఉన్నందున దారం సత్యనారాయణపై కేసు నమోదుచేయడం జరిగిందని తెలిపారు.



## ముందస్తు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**సిఎం తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**

**సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల హన్మకొండ జిల్లా నాయకులు మొగిలిచర్ల శ్రీనివాస్**

*హన్మకొండ ఎడ్యుకేషన్, జులై 30, ప్రభాతవార్త :*
విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగుల రాష్ట్ర కమిటి మంగళవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల హన్మకొండ జిల్లా నాయకులు మొగిలిచర్ల శ్రీనివాస్‌ను సోమవారం వేలేరు పోలీస్‌లు ముందస్తుఆ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేన్‌కు తరలించారు. ఈసందర్భంగా మొగిలిచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాయకులను, ఉద్యోగులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకి తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. సిఎం రేవంత్ రెడ్డి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి ఇచ్చిన మాట నెలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులనందరని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ మోసాన్ని నిరసిస్తూ గత సంవత్సరం సెప్టెంబర్ 4, 2023 నుండి నెల రోజులకు పైగా రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలుచేస్తున్న సందర్భంలో మా ఆందోళనలపై అవగాహన ఉండి మాకు మంచి చేయాలని హనుమకొండ దీక్షా శిబిరాన్ని నేటి ముఖ్యమంత్రి ఆనాటి టిపిసిపి అధ్యక్షుని హోదాలో సిఎం రేవంత్ రెడ్డి సందర్శించి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడానికి ఒక ఎక్ట్రా అవర్ పనిచేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో మా ఉద్యోగాలను రెగ్యులరరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పింస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ నేటికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలల కాలం వస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ చేసే విధంగా చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగాలకు కావలసిన అర్హతలతో రూల్ అప్ రిజర్వేషన్, రోస్టర్ కం మెరిట్ ప్రాతిపదికన, డిగ్రీ, బిఎడ్, టెట్ అర్హతలతో జిల్లా సెలక్షన్ కమిటి ద్వారా నియమించబడి పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్నామన్నారు. గత 15 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నామన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం మానవత దృక్పథంతో ఆలోచించి మా ఆవేదనను అర్ధం చేసుకొని మా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని కోరారు.



## ఆశాల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నా

**-బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



*ప్రభాతవార్త-బాలసముద్రం:*
ఆశ వర్కర్లు తమ న్యాయమైన హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలపడానికి సిద్ధమవుతుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసులను ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అద్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.మహిళలు అని కూడా చూడకుండా అర్ధరాత్రి ఇండ్లలోకి వెళ్లి బలవంతంగా పోలీస్ స్టేషన్‌లకి తీసుకెళ్లడం ఏంటని ప్రశ్నించారు.సమస్యలపై ఎవరు రోడ్డుమీదికి రాకుండానే మా ప్రభుత్వం వస్తే ప్రజా పాలన ప్రజల వద్దకే వస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ఆచరణలో వ్యవహరిస్తుందని ఆశ వర్కర్లచే పారితోషికం లేనటువంటి పనులను అనేక చేపిస్తూ ప్రభుత్వం శ్రమ దోపిడి చేస్తుందని పని ఒత్తిడి పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పరిష్కారం చేసేది పోయి ప్రశ్నించే వారిని అరెస్టులు చేయడం సరికాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పద్ధతి మార్చుకోకుంటే ప్రజలు బుద్ధి చెప్పుతారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

*హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త*
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు.తెలంగాణ రాష్ట్రం 1లక్ష నుండి 1.50లక్షల రుణమాఫీ రెండవ విడుత కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి శాసనసభ్యులతో కలిసి అసెంబ్లీ నుండి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాట నిలబెట్టుకున్నామని అన్నారు.భారత దేశ రాజకీయ చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం అన్నారు.ఇప్పటికే 1లక్ష రూపాయల రుణం ఉన్న వారికి మాఫీ అయ్యిందని ఆయన పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మొదటి విడుతాలో 25వేల మంది రైతులకు 142కోట్ల మొత్తం రుణమాఫీ జరిగినట్లు తెలిపారు.అలాగే ప్రసుత్తం 14వేల 700మంది రైతులకు 143.83 కోట్ల రుణమాఫీ జరిగినట్లు తెలిపారు.కొన్ని సాంకేతిక కారణాల వలన 300మంది రైతులకు రుణమాఫీ జరగలేదని వీరికి కూడా త్వరలోనే రుణమాఫీ జరిగేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.బ్యాంకర్లు,వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రుణమాఫీ మొత్తాన్ని తమ తమ ఖాతాలో జమ అయ్యేటట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.3వ విడత రానున్న 10-15రోజులల్లో రుణమాఫీ కార్యక్రమం జరుగుతున్నట్లు కల్టెకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ వెంకటామిరెడ్డి,లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, డిసిఓ నాగేశ్వర రావు, జిల్లాలో ఉన్న బ్యాంక్ మేనేజర్లు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ భూపాలపల్లి,భూపాలపల్లి రూరల్,మల్హార్‌రావు,రేగొండ

## అనుభవజ్ఞులైన ఉద్యోగుల విరమణతో ప్రస్తుత ఉద్యోగి బాధ్యత పెరుగుతుంది

**-కేయూ రిజిస్ట్రార్ ఆచార్యపి.మల్లారెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 30 ప్రభాతవార్త :*



అనుభవజ్ఞులైన ఉద్యోగుల విరమణతో ప్రస్తుత ఉద్యోగుల బాధ్యత పెరుగుతుందని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి అధ్యక్షతన మంగళవారం యూనివర్శిటీ ఇంజనీరింగ్ జి.భవాని ప్రసాద్ ఉద్యోగ విరమణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రాధాన్యత క్రమంలో ఉన్న తరువాత ఉద్యోగుల భాధ్యత పెరుగుతుందన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగిలో ఉన్న గొప్ప లక్షణాలు, పని సంస్కృతి, వారు అవలంభించిన విధానాలు, విధులపట్ల వారికి ఉన్న మక్కువ ఆసక్తిని చూడాలని, నేర్చుకోవాలని, కొనసాగించాలని కోరారు. ఉద్యోగ విరమణ చెందినా ఉద్యోగి తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, తన ఆసక్తి ఉన్న రంగంలో సేవలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆచార్య వి.రామ చంద్రం, ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, పొన్నాల రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు. భవాని ప్రసాద్ దంపతులను శాలువా, జ్ఞాపిక, బోకేతో సన్మానించారు.

## సెల్ట్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 30 ప్రభాతవార్త :*
కేయూ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్) ఆధ్వర్యంలో కేయూ బోధనేతర సిబ్బందికి నాలుగు వారాల కెపాసిటీ బిల్డింగ్ ఆగస్టు 1వ తేదీనుంచి సాయంత్రం 4గంటల నుంచి 6గంటల మధ్య శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను జూనియర్ అసిస్టెంట్ స్థాయి 23మంది బోధనేతర సిబ్బందిని ప్రాథమికంగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. వీరికి రెండువారాలు స్పోకెన్ ఇంగ్లీష్,ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలపై ఒక వారం కంప్యూటర్ పరిజ్ఞానం ముఖ్యంగా ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్ వారం యూనివర్శిటీ ఆక్ట్, స్టట్యూట్, అకౌంట్స్, ఆఫీస్ ప్రొసిజర్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమం స్పోకెన్ ఇంగ్లీష్‌పై ఇంగ్లీష్ విభాగంలో సెల్ట్ ద్వారా నిర్వహిస్తామని, అనంతరం శిక్షణ కంప్యూటర్ నిపుణులచే కంప్యూటర్ విభాగంలో, యూనివర్విటీ నిర్వహణపై సంబంధిత నిపుణులు, అధికారులతో నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

## వీవర్స్‌కాలనీలో కార్డెన్‌సెర్చ్

*జనగామ టౌన్, జూలై 30 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని వీవర్స్‌కాలనీలో వరంగల్ సీపీ, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు ఏసీపీ పార్థసారథి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్డెన్‌సెర్చ్‌లో జనగామ డివిజన్ పోలీస్‌ఫోర్స్ పాల్గొని తనిఖీలు నిర్వహించారు. ముందుగా కార్డెన్‌సెర్చ్‌లో భాగంగా కాలనీలోని పురుషులకు మాదకద్రవ్యాలు, వాటి దుష్ఫలితాలు, సైబర్ మోసాలు, డయల్ 100యొక్క ఉపయోగాలు, కొత్తచట్టాలపై అవగాహన కల్పిస్తూ పలువివరాలను ఏసీపీ పార్థసారథి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం నిర్వహించిన కార్డెన్‌సెర్చ్‌లో ఆరుక్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, ఆటో, కాలనీలో నిర్వహిస్తున్న బెల్టుషాపుల నుంచి ఆరు లీటర్ల మద్యం, 15బైకులను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో సీఐ రఘుపతిరెడ్డి, పలు మండలాల ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు కన్న కలలను విద్యార్థినిలు నెరవేర్చాలి

**-విద్యార్థినిలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి**

**-లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్‌ల పంపిణీ**




మహబూబాబాద్,జూలై30,ప్రభాతవార్త

విద్యార్థినిలు రక్తహీనతతో బాధపడకుండా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ బి.జగదీశ్వర్ అన్నారు. మంగళవారం లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు న్యూట్రిషన్ కిట్‌లు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్.ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థినిలు నిత్యం పాలు, సీజన్ వారిగా లభించే పండ్లు, కూరగాయాలు, ఆకుకూరలు, మాంసాహారం తినడం ద్వారా అన్ని సమస్యలను ఎదుర్కొనగలుగుతారన్నారు. తల్లిదండ్రులు కన్న కలలు నెరవేరేలా శ్రద్ధగా చదువాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాదించడానికి ప్రతిఒక్కరిలో పట్టుదల పెంపొందాలన్నారు. విద్యార్థినిలకు అన్ని విషయాల్లో అవగాహన అవసరమన్నారు. పాఠశాలలోని 400మంది విద్యార్థినిలకు న్యూట్రిషన్ కిట్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధనపు డిస్ట్రిక్ట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు, క్లబ్ షెఫర్డ్ సికింద్రాబాద్ బాధ్యులు డాక్టర్ లయన్‌సురేష్, డాక్టర్ లయన్ రెడ్యానాయక్, క్లబ్ సభ్యులు పర్కాల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం గిరిజ, శ్రీవాణి, వసంత, సునిత, పద్మావతి, వీణ, స్వాతి, రంజాన్‌అలీ, సంజీవ, విజయ్‌కుమార్, మమత, విజయలక్ష్మి, సుచిత్ర, సంధ్యారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ల సమస్యలను తీర్చేందుకు కృషిచేస్తా

మరిపెడ,జూలై30,ప్రభాతవార్త



దీర్ఘకాలికంగా ఫొటోగ్రాఫర్ల సమస్యలను తీర్చేందుకు నా వంతు కృషిచేస్తానని తెలంగాణ ఫొటోగ్రాఫర్స్ మండల అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దిన్ అన్నారు. మంగళవారం మరిపెడ మండల ఫొటోగ్రఫి సంఘం సర్వసభ్య సమావేశం మున్సిపాలిటి పార్కు ఆవరణలో వీరారం పొటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ ఆర్థిక స్థితిగతులపై కులంకషంగా చర్చించి సమిష్టిగా వెళ్దాం అన్నారు. సంఘం అభివృద్ధి కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకొని అమలు చేయాలన్నారు. ఈ మద్యకాలంలో ఫొటోగ్రాఫర్స్ తరుచూ రోడ్డు ప్రమాదాలకు గురికావడం బాధాకరం అన్నారు. రాబోయే రెండు, మూడు నెలలు పెళ్లిళ్ల సీజన్ ఉండడంతో సభ్యులు వారి ప్రయాణాలలో సమయపాలన పాటించి ముందుకు అనుకున్న ప్రాంతానికి చేరుకోవాలని కోరారు. హెల్మెట్ విదిగా ధరించాలన్నారు. అనంతరం ఇటీవల ఫొటోగ్రాఫర్ రహీం తల్లి మరణించడంతో వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రు, నరేష్, లింగన్న, శ్రీకాంత్, రవి, రాజు, నరేందర్, రమేష్, సురేష్, నాగ, మధు, మురళి, సంపత్, అర్జున్, సిరాజ్, నవీన్, రవి, సుమన్, గణేష్, మహేష్, వెంకన్న, శ్రీను, ఉమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గండెపూడి మీదుగా సూర్యాపేట బస్సు నడుపాలి

మరిపెడ,జూలై30,ప్రభాతవార్త

మండలంలోని గుండెపుడి గ్రామం మీదుగా మహబూబాబాద్–సూర్యాపేటకు ఆర్టీసీ బస్సును నడుపాలని సిపిఎం గ్రామశాఖ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సిపియం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు గుండగాని మధుసూదన్ మాట్లాడుతూ మహబూబాబాద్ టు సూర్యాపేట వయా గుండెపూడి, బుర్హాన్‌పురం గ్రామాల వీదుగా గతంలో ఆర్టీసీ బస్సు నడిపారని ఈ బస్సు రద్దు చేయడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోజుకు మూడు సార్లు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఈ బస్సు నడిపిస్తే విద్యార్థులతో పాటు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. సర్వే చేసిన అనంతరం బస్సు నడిపిస్తామని డిపో మేనేజర్ హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.కె షరీఫ్ తదితరులు ఉన్నారు.



## న్యాయం చేయాలంటూ గుడిసె వాసుల ఆందోళన

చెన్నారావుపేట, జులై 30, ప్రభాతవార్త




అర్హులైన వారందరికీ ఇళ్లస్థలాలు కేటాయించి న్యాయం చేయాలంటూ గుడిసె వాసులు మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.సిపిఐ ఆధ్వర్యంలో పనికర గుట్ట సమీపంలో 2007లో నిరుపేద గుడిసెలు వేసుకోగా నాటినుండి నేటి వరకు నివాసం కొనసాగిస్తున్న నిరుపేద గుడిసె వాసులను భయభ్రాంతులకు గురిచేసి కొంతమంది గుడిసెలను తొలగించారు.తక్షనమే పేద ప్రజలకు న్యాయం చేయాలని చెన్నారావుపేట తాసీల్దార్ ఫణి కుమార్‌కు మెమోరండం ఇచ్చి కార్యాలయం ముందు ధర్నా రాస్తారోకో నిర్వహించారు.అనంతరం తాసీల్ధార్ ఎస్సై గూడా అరుణ్ కుమార్‌ల హామీతో రాస్తారోకో విరమింప చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్ మాట్లాడుతూ భూకబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడుతూ కడు నిరుపేద ప్రజలకు పట్టాలు ఇచ్చి పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.సిపిఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులుతో పాలు సిపిఐ నాయకులు కనుకూల దేవపాల నీరటి రజిత, మైదం యాకయ్య, చిలకలపల్లి శ్రీను, ఎండి ఫయాజ్, వీరస్వామి, వీరయ్య, రాజేష్, కనుకుల రాజు, ముత్యా శ్రీలత, సావిత్రి, సాఇయి వెంకట్, శ్రీలక్ష్మి, యాదలక్ష్మి, పండుగ సౌందర్య, నీరటి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికూలీలకు డబ్బులు మంజూరి చేయాలి

దుగ్గొండి, జులై 30, ప్రభాతవార్త



ఉపాధి కూలీలకు పాత బకాయిలు మంజూరి చేయాలని ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా క్యాంపులు నిర్వహించాలని రైతుకూలీ సంఘం, పీవోడబ్ల్యూ స్త్రీ సంఘటన ఆధ్వర్యంలో మంగళవారం ఎంపిడివో డా.అరుందతికి, డిప్యూటి తహసీల్దార్ ఉమారాణికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ స్త్రీ సంఘటన రాష్ట్ర కార్యదర్శి మోడెం శ్రీలత మాట్లాడుతూ గతంలో చేసిన ఉపాధిహామి పథకం కూలీలకు డబ్బులు వెంటనే మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా వ్యాదులను అరికట్టి గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూమ అశోక్, శివరాత్రి కుమారస్వామి, ఎలకంటి చిన్నకుమారస్వామి, పాశబోయిన అనిత, కడారి సురేష్, నల్లగొండ రాజ్‌కుమార్, గట్టుమొగిళి, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## జిల్లాకోర్టులో ఇద్దరికి కఠిన కారాగార శిక్ష

**-తీర్పు వెలువరించిన జడ్జి చంద్రశేఖరప్రసాద్**

మహబూబాబాద్,జూలై30,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కోర్టులో మంగళవారం గంజాయి రవాణా కేసులో ఇద్దరికి 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.2లక్షల జరిమానాను జిల్లా జడ్జి పి.చంద్రశేఖరప్రసాద్ తీర్పు వెలువరించారు. బానోత్ కిరణ్‌కుమార్, బాధావత్ సూర్యలకు ఈ శిక్ష విదించారు. వీరు గతంలో డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలో పట్టుపడ్డారు. ఇట్టి కేసులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, కోర్టు డ్యూటి ఆఫిసర్‌ను జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అభినందించారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

కురవి,జూలై30,ప్రభాతవార్త



మండలంలోని తిరుమలాయపాలెం ప్రాథమిక పాఠశాలలో 9సంవత్సరాల సుదీర్ఘకాలం పాటు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల బదిలీపై మొద్దులగూడెం పాఠశాలకు వెళ్లిన వెంకన్నను మంగళవారం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా తిరుమలా పురం పాఠశాలకు వచ్చిన శ్రీనివాస్ పదోన్నతిపై వెళ్లడంతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో యువకునికి గాయాలు

**-అప్రమత్తమైన మున్సిపాలిటి అధికారులు**

**-కుక్కలను పట్టి వ్యానులో తరలించిన సిబ్బంది**

మహబూబాబాద్,జూలై30,ప్రభాతవార్త






మున్సిపాలిటి పరిధిలో రోజురోజుకు కుక్కల దాడులు పెరిగిపోతున్నాయి. ఇటీవలే మున్సిపాలిటి పరిధిలో ఒ మహిళకు కుక్క కరువడంతో చికిత్స పొందుతూ మరణించిన విషయం విదితమే. ఇది మరువక ముందే మంగళవారం స్థానిక శికార్‌ఖాన గడ్డ ప్రాంతంలో సిద్దు అనే యువకునిపై దాడికి యత్నించగా అతను బెదిరిపోయి పరుగేత్తె క్రమంలో కిందపడడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికంగా ఉన్న తోట శ్రీనివాస్, తోట యాకయ్య, కోరబోయిన సన్ని వెంటనే స్పందించి స్థానిక మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు సమాచారం ఇవ్వగా వారు వెంటనే కుక్కలను పట్టేవారిని పిలిపించి అట్టి కుక్కలను పట్టి వ్యానులో తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి రోడ్డపై నడుచుకుంటు వేళ్లే వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ వారిని వెంబడిస్తున్నాయన్నారు. మున్సిపాలిటి అధికార్యులు ప్రత్యేక చోరవ తీసుకొని మున్సిపాలిటిలో కుక్కల బెడద లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. సందర్భంగా స్థానిక ప్రజలు కుక్కలను పట్టించడంలో సహకరించిన వారితో పాటు వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్‌ను అభినందించారు.

# పలు పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరికలు



తొర్రూరు,జులై 30,ప్రభాతవార్త

తొర్రూరు పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పాలకుర్తిలో నిర్వహించిన ఆత్మీయ ఆహ్వానం కార్యక్రమంలో తొర్రూరు పట్టణానికి చెందిన బిఎస్పి పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పంజా కల్పన,తొర్రూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ జలీల్,బిఆర్ఎస్ 8వ వార్డు అధ్యక్షుడు,మాజీ వార్డు సభ్యుడు కిన్నెర పాండు,ఏఎంసీ మాజీ డైరెక్టర్ అల్లం అర్జున్ రాజ్,బిఆర్ఎస్ నాయకులు కొండపల్లి వెంకటాచలం లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకునేలా కాంగ్రెస్ నాయకులు అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్ట జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,తొర్రూరు పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంజి విజయ్‌పాల్ రెడ్డి పెద్దగాని సోమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము, నాయకులు నరేందర్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, తూనం శ్రావణ్‌కుమార్, వెంకన్న యాదవ్,బిక్షం గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,తొర్రూరు మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కునాయికుంట రోడ్డు పనులను ప్రారంభించాలి : బిజేవైఎం

### నాటువేసి నిరసన తెలిపిన తండావాసులు

నెల్లికుదురు,జూలై 30, ప్రభాతవార్త



కునాయికుంట రోడ్డు పనులను ప్రారంభించి వెంటనే పూర్తి చేయాలని బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గుగులోతు మదన్‌లాల్ అన్నారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ.....మండలంలోని రత్తిరాంతండా శివారు కునాయికుంటకు గత ప్రభుత్వం హాయాంలో తొర్రూరు అర్అండ్‌బి రొడ్డునుండి కునాయికుంట తండా వరకు బిటిరొడ్డు పనులకు శంకుస్థాపన చేసినప్పటికి ఏటిడిఓ అధికారులు,కాంట్రాక్టర్ ఇప్పటివరకు రోడ్డు పనులను పూర్తి చేయలేదన్నారు.ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో పాఠశాలకు వెళ్ళె విద్యార్థులకు,అస్పతికి వెళ్ళె వారు తీవ్ర ఇబ్బందలు ఎదుర్కోంటున్నారన్నారు.ఈ క్రమంలో నడువటానికి వీలు లేకుండా బురదమయమైన రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## ఫీవర్ సర్వే చేస్తూ...వైద్య సేవలందించాలి

### -డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్

చెన్నారావుపేట, జులై 30, ప్రభాతవార్త



వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు నిత్యం క్షేత్రస్థాయిలో ఇంటింటా ఫీవర్ సర్వే చేపడుతూ వైద్య సేవలందించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు.మంగళవారం మండలంలోని బోడమాణిక్య తండా,చెరువుకొమ్ము తండాలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు.వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించడం ఎంతో మంచిదన్నారు.కాగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి జ్వర పీడితులకు రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సూర్యపేట తండా,బోజ్యతండాలలో కూడా వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సరోజ, సబ్ యూనిట్ అధికారి నందా, సూపర్ వైజర్ రామెల్, స్టాఫ్ నర్స్ స్వరూప రాణి, వైద్య సిబ్బంది శివాజీ, వెంకటరెడ్డి, సురేందర్, లింగమూర్తి, సారియ, లలిత, కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశాల అక్రమ అరెస్టులను ఖండించండి

### -బిఆర్‌టియు వరంగల్

### జిల్లా అధ్యక్షులుల గోనె యువరాజు

నర్సంపేట, జులై 30, ప్రభాతవార్త



ఆశ వర్కర్లు తమ న్యాయమైన హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలపడానికి సిద్ధమవుతుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయడం సరికాదని బిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.అరెస్టు చేసిన ఆశా వర్కర్లను పోలీస్ స్టేషన్‌కి వెళ్లి వారికి మద్దతుగా ఉండి మనోధైరాన్ని కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అని కూడా చూడకుండా అర్ధరాత్రి ఇండ్లలోకి వెళ్లి బలవంతంగా పోలీస్ స్టేషన్‌లకి తీసుకెళ్లడం ఏంటని ప్రశ్నించారు.సమస్యలపై ఎవరు రోడ్డుమీదికి రాకుండానే మా ప్రభుత్వం వస్తే ప్రజా పాలన ప్రజల వద్దకే వస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ఆచరణలో వ్యవహరిస్తుందని ఆశ వర్కర్లచే పారితోషకం లేనటువంటి పనులను అనేక చేపిస్తూ ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందని పని ఒత్తిడి పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పరిష్కారం చేసేది పోయి ప్రశ్నించే వారిని అరెస్టులు చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు డివిజన్ నాయకులు అల్లావుద్దీన్, ఆశా యూనియన్ నాయకులు విజయ, రమ, సంధ్య, స్వరూప, కవిత, అరుణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బీసీఏలో చేర్చాలి

దుగ్గొండి, జులై 30, ప్రభాతవార్త



ముదిరాజ్ కులస్తులను బీసీ-డీ నుండి బీసీ-ఏలోకి చేర్పించి ఆదుకోవాలని ముదిరాజ్ కులస్తులు ర్యాలీ నిర్వహించి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి మంగళవారం డిప్యూటి తహసీల్దార్ ఉమారాణికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత ప్రాచీన అధిక జనాభ గల కులమైన ముదిరాజ్‌లు ఎన్నో యేండ్లుగా సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామన్నారు. మత్స్యవృతినత తోటల పెంపకం వృత్తులపైన జీవనం కొనసాగిస్తున్నామన్నారు. ముదిరాజ్ కులస్తులను బీసీ ఏలో చేర్పించి ఆదుకోవాలన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి వెయ్యి కోట్లు నిధులు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్‌లకు మత్స్యకారులకు ఆసరా పెన్షన్ ప్రవేశపెట్టాలన్నారు. విద్యలో ఎంతో వెనుకబడి ఉన్న ముదిరాజ్‌ల కోసం ప్రభుత్వం ప్రత్యేక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉచితంగా చేపపిల్లల పంపిణి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి, ముదిరాజ్ మండల శాఖ అధ్యక్షుడు పల్లె రమేష్, మత్స్యకారులు సోమన్న, జింకల కుమార్, సదానందం, గోనెల నరహరి, తోట సాంబయ్య, భాస్కర్, విజయరామరాజు, ముత్యాల స్వామి, రాములు, మంద బిక్షపతి, నేదూరి రాజేందర్, సమ్మయ్య, ఈర్ల రమేష్, రాజు, తిరుపతి, సాంబయ్య, మహేందర్, రామకృష్ణ, దండు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే జీఎంను కలిసిన గటిక అజయ్‌కుమార్

నెక్కొండ, జులై 30, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ హైదరాబాద్‌లోని రైల్వే జీఎంను కలిసి ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ శాశ్వత ప్రతిపాదికన ఆగేలా చూడాలని వినతిపత్రం అందించారు. మరో మూడు రోజుల్లో ట్రైను కంటిన్యూ అయ్యేలా చూడాలని కోరారు. జీఎం స్పందించి ట్రైన్స్ ఆల్టింగ్ త్వరలోనే కల్పిస్తామని హామి ఇచ్చారని ఆయన తెలిపారు.



## డప్పు కళాకారునికి బంగారు నంది అవార్డు

నెల్లికుదురు,జూలై 30, ప్రభాతవార్త



శ్రీరామగిరి గ్రామానికి చెందిన రాష్ట్రస్థాయి డప్పు కళాకారుడు పెరుమాండ్ల బాబుకు జాతీయస్థాయి గౌతమినంది మయూర పురస్కా రం 2024 బంగారు నంది అవార్డును అందుకున్నారు. ఆదివారం హైద్రాబాద్ త్యాగరాయ గాన సభలో గౌతమేశ్వర గోసంరక్షణ సమితీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంగారునంది పురస్కార సభలో విశ్వ విఖ్యాత ఎస్వీఅర్ వెంకటేష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తన శ్రమను గుర్తించి తనకు ఈ అవార్డు రావడం పట్ల ఎంతో సంతృప్తి ఉందన్నారు. మండలం లోని శ్రీరామగిరి గ్రామప్రజలు డప్పుబాబుగా పేరున్న బాబును అభినం దిస్తున్నారు.

## విద్యార్థి మృతి పట్ల మౌనం

చెన్నారావుపేట, జులై 30, ప్రభాతవార్త



తోటి విద్యార్థి అకాల మృతి పట్ల చెన్నారావు పేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయం విద్యార్థులు మంగళవారం మౌనం పాటించారు .మండలం లోని బోడమాణిక్య తండా గ్రామానికి చెందిన బోడ జీవన్ అనే విద్యార్థి డెంగ్యూ లక్షణాలతో సోమవారం ఉదయం మృతి చెందిన విషయం తెలిసిందే.విద్యార్థి చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు కాగా రోజు తమతో పాటు కలిసి ఉండే విద్యార్థి మృతి పట్ల తోటి విద్యార్థులు గురుకులం ఉపాధ్యాయులు విచారణ వ్యక్తం చేశారు.అలాగే ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి ఆత్మకు శాంతి చేకూరాలంటూ గురుకులం విద్యార్థులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# బంకులో దొంగతనం చేసిన నిందితుల అరెస్ట్

**దేవరుప్పుల, జూలై 30 (ప్రభాతవార్త) :**

అర్ధరాత్రి దేవరుప్పుల ఇండియన్ ఆయిల్‌పెట్రోల్‌బంక్‌లో దొంగతనం చేసిన నిందితులను అరెస్ట్‌చేసినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ తెలిపిన వివరాల మేరకు.. దేవరుప్పుల మండలం సీతారాంపురం సర్కిల్ వద్ద స్థానిక ఎస్‌ఐ సృజన్‌కుమార్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ఆటోను వెంబడించి పట్టుకోగా అందులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారని, అడిగిన మాటలకు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో ఎస్‌ఐ సృజన్‌కు అనుమానం వచ్చి వారిని విచారించగా చిల్పూరు మండలం రాజవరం గ్రామానికి చెందిన ఎల్ల మోజేష్ (21), ఇల్లందుల ప్రసాద్ (26)లు ఈనెల 27వ తేదీన అర్ధరాత్రి దేవరుప్పుల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. వీరు దొంగిలించి రూ.30వేల నగదును గ్రామానికి వెళ్లిన అనంతరం ఒక్కొక్కరు రూ.15వేల చొప్పున పంచుకున్నామని తెలిపారన్నారు. ఇదే అదనుగా చూసి మరల తిరిగి మంగళవారం దొంగతనానికి పాల్పడాలని నిర్ణయించుకుని తిరుమలగిరి వైపు వెళ్లుతున్నట్లు విచారణలో వెల్లడించారన్నారు. ఈసందర్భంగా ఇద్దరు నిందితులు




అదుపులోకి తీసుకుని ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బంకులో దొంగతనం చేసిన నిందితులను చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నందుకు ఎస్‌ఐ సృజన్‌కుమార్, ఏఎస్‌ఐ సదానందం, హెడ్‌కానిస్టేబుల్ శ్యామ్, కానిస్టేబుల్ యాకూబ్, యాకేష్, అశోక్, సల్మాన్‌భాషా, టెక్నీషియన్ అసిస్టెంట్లను వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ మహేందర్‌రెడ్డి అభినందించారు.

# గుడుంబా గంజాయి అమ్మితే కఠిన చర్యలు

### పరకాల ఏసీపీ కిషోర్ కుమార్

**శాయంపేట, జూలై 30, (ప్రభాతవార్త**

గుడుంబా,గంజాయి,డ్రగ్స్ విక్రయించిన సేవించిన కఠిన చర్యలు తప్పవని పరకాల ఏసిపి కిషోర్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా పరకాల ఏసిపి కిషోర్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గుడుంబా గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలపై దాడులు నిర్వహించినా పూర్తిస్థాయిలో అమలు కాలేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించి గంజాయి గుడుంబా డ్రగ్స్‌ను అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో కూకటి వేళ్లతో పెకిలించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఎక్సైజ్ సీఐ తాతాజీ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల, రేగొండ, శాయంపేట మండలాల్లో గుడుంబా తయారు చేస్తున్నారని పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శాయంపేట మండలంలోని సూర్యానాయక్ తండాలో దాడులు నిర్వహించినా గుడుంబా తయారు చేస్తున్నారని,గుడుంబా తయారుచేసిన అమ్మినా కఠిన చర్యలు




తప్పవన్నారు.ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు అనర్హులుగా ప్రకటించడం జరుగుతుందన్నారు.యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మత్తు పదార్థాలపై యువకులు నడుం బిగించి ప్రజల్ని సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, ఎస్సై ప్రమోద్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్, ఎక్సైజ్ ఎస్సైలు జ్యోతి, సులోచన, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా అంతర్యామి

**కేసముద్రం, జూలై 30, (ప్రభాతవార్త**

మృతుల కుటుంబాలకు అంతర్యామి సంస్థ అండగా ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధులు అన్నారు. కేసముద్రం విలేజికి చెందిన దేశబోయిన నర్సయ్య, రంగాపురం సోమక్కలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను సంస్థ ప్రతినిధులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల వారికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయమందించారు. అంతర్యామి సంస్థలో సభ్యులంతా స్వచ్ఛందంగా పనిచేస్తున్నారని, మృతుల కుటుంబాలకు మనో ధైర్యం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**కేసముద్రం, జూలై 30, (ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కేసముద్రం మండల విద్యా వనరుల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నేపథ్యంలో ఇప్పటి వరకు ఎనిమిది నెలలు కావస్తున్నా ఆ హామీని నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. దీనికి నిరసనగా తప్పని పరిస్థితుల్లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా టిఎస్ఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులర్ చేస్తూ మినిమం టైంస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి మంగళవారం ఎమ్మార్సీ కాంట్రాక్ట్ ఉద్యోగులు తరలి వెళ్లారు. వీరు నిరసన కార్యక్రమానికి తరలివెళ్లడంతో ఎమ్మార్సీ కార్యాలయానికి తాళం పడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ కాంట్రాక్టు ఉద్యోగులు షేక్ ఖాదర్, బానోతు భిక్షపతి, వెన్ను భిక్షపతి, మురళి, స్వాతి, సరిత, సుల్తానా, పద్మ, నాగమణి, ఉపేందర్, వెంకటరమణ పాల్గొన్నారు.

## ఆశాల అక్రమ అరెస్టును ఖండాస్తున్నాం

### -సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

**ప్రభాతవార్త-బాలసముద్రం:**



ఆశలకు ఫిక్స్ వేతనం 18వేలు రూపాయలు ఇవ్వాలని ఇతర సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తుంటే అక్రమంగా అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడాన్ని హనుమకొండ సీఐటియూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.ఆశాలకు ప్రభుత్వం ఇచ్చిన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి సమస్యలను పరిష్కరించకుండా అక్రమంగా నిర్బంధి ంచడాన్ని సీఐటియూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తీవ్రంగా ఖండిస్తున్నారు.అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఇసుక ట్రాక్టర్లు సీజ్

**బచ్చన్నపేట, జూలై 30 (ప్రభాతవార్త :**

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను తహసీల్దార్ విశాలాక్షి పట్టుకుని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.

## బాగుపడనున్న బస్టాండ్ ప్రాంగణం

**గూడూరు, జూలై 30, (ప్రభాతవార్త**

ఎడతెరిపిలేని వర్షాలకు బురద మయంగా మారిన బస్టాండ్ ప్రాంగణాన్ని బాగు చేసే దిశగా ఆర్టీసి అధికారులు చర్యలకు ఉపక్రమించారు. బురదలో ప్రయాణీకులు అవస్థలు పడకుండా ప్రత్యామ్నాయ చర్యల వైపు దృష్టి సారించారు. బురదమయంగా మారిన బస్టాండ్ దుస్థితిపై పత్రికల్లో వార్తా కథనాలు రావడంతో స్పందించిన నర్సంపేట డిపో మేనేజర్ ప్రాంగణాన్ని తాత్కాలికంగా బాగు చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు మంగళవారం డోజర్ సాయంతో ప్రాంగణంలో పేరుకుపోయిన బురదను పక్కకు నెట్టించారు. మళ్లీ బురద కాకుండా స్టోన్ క్రషర్ డస్ట్, చూరా వేసి చదును చేయించనున్నట్లు డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి 'ప్రభాతవార్త' కు తెలిపారు. ప్రాంగణాన్ని శాశ్వత ప్రాతిపదికన సిసి చేయించేందుకు కూడా ఆర్టీసి ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు తెలిపారు.

# అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలి

**గంగారం, జూలై 30, (ప్రభాతవార్త**



అసాంఘిక శక్తులకు గ్రామాలలో ఆశ్రయం కల్పించవద్దని, వారికి దూరంగా ఉండాలని గూడూరు సిఐ బాబురావు కోరారు. మండలంలోని మడగూడ గ్రామంలో మంగళవారం ఆర్ఓపి, కమ్యూనిటీ పోలిసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. ఏదైనా సమస్య వస్తే పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగారం, కొత్తగూడ ఎస్ఐలు రవి, కుశకుమార్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ తేల్చాకే స్థానిక ఎన్నికలు జరపాలి

**కేసముద్రం, జూలై 30, (ప్రభాతవార్త**



రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి బిసి రిజర్వేషన్ శాతాన్ని పెంచిన తర్వాతనే ప్రభుత్వం ఎన్నికలకు పోవాలని బిసి సాధన సమితి జిల్లా అధ్యక్షుడు చొప్పరి శేఖర్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికార యంత్రాంగాన్ని సిఎం ఆదేశించడం హర్షణీయమని, అయితే ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ ఇచ్చిన ప్రకారం బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఖరారు చేసిన తర్వాతనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని కోరారు. ఇప్పటికే సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాల్లో బిసిలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని వవెంటనే బిసిల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలకు బడ్జెట్‌లో తగిన విధంగా నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి బిసిల సంక్షేమానికి, ఉపాధి అభివృద్ధికి రూ.25వేల కోట్లు కేటాయించాలని శేఖర్ డిమాండ్ చేసారు.

# ప్రయాణీకులను క్షేమంగా గమ్యస్థానం చేర్చే బాధ్యత డ్రైవర్లదే

## వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, జులై 30, ప్రభాతవార్త :*

ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చాల్సిన బాధ్యత మీపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యం ట్రైసిటి ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సును మంగళవారం స్థానిక ములుగు రోడ్డులోని వెంకటేశ్వర గార్డెన్స్‌లో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమీషనర్ ముఖ్యఅతిథిగా హాజరయిన ఈ సదస్సులో ముందుగా ఆటోడ్రైవర్లు ఏవిధంగా రోడ్లపై ఏ విధంగా డ్రైవింగ్ చేయాలి. ఎలాంటి నిబంధనలను పాటించాల్సిన వుంటుందనే దానిపై ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆర్.టి.ఓ. అధికారులకు సూచించారు. అలాగే ఈ సదస్సు ఆటోడ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పలువురు ఆటోడ్రైవర్లు పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖాకీ యూనిఫారం ధరించే పోలీస్, ఆటో డ్రైవర్లు ఇరువు ప్రజలకు సేవలందించేవారమని, ప్రధానంగా నగరంలో ఎంతో మంది డ్రైవర్లు లైసెన్స్ లేకుండా ఆటోలు నడుపుతున్నారు. వీరికి ప్రమాదవశాత్తు ఏదైన జరిగితే భీమా నుండి ఎలాంటి లబ్ధిరాదని, కావున లైసెన్స్ లేని డ్రైవర్లకు ట్రాఫిక్ మరియు ఆర్.టి.ఓ. అధికారులతో సమన్వయంతో లైసెన్స్‌లు అందించేందుకు పూర్తిగా కృషి చేస్తామని నగరంలో తిరిగే ఆటోల





సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత ట్రాఫిక్ స్టేషన్లలో వుండే విధంగా ఆటో డ్రైవర్ల యూనియన్ జాగ్రత్త పడాలని, ఆటో డ్రైవర్ల క్షేమంగా కోసం ప్రభుతకవం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని, ప్రధానంగా అర్ధరాత్రి వేళకూడా ట్రై సిటీకి వచ్చిన ఇతర ప్రదేశాల నుండి వచ్చే ప్రజలను ఆటో డ్రైవర్లను వారిని క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తారనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలని, ముఖ్యంగా ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ఆటోలను నడపాల్సి ఉంటుందని అలాగే రోడ్లపై ఇతర వాహనదారులకు ఇబ్బంది పెట్టే విధంగా రోడ్లపై ఆటోలను నిలపవద్దని ఆటో వెనుక భాగంలో ఎలాంటి ప్రచార పోస్టర్లు లేకుండా చూడాలని, దయచేసి సౌండ్ బాక్స్‌లు సెల్‌ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, మీరు చేసే చిన్న పొరపాట్ల వల్ల ఎంతో మంది ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం పొంచి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సదస్సులో తమ ఆటో ప్రయాణికుల మరిచిపోయిన ఖరీదైన వస్తువులని తిరిగి అందజేసిన ఆటో డ్రైవర్లను పోలీస్ కమిషనర్ సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ జాగృతి కళాబృందం సభ్యుల బృందంగానం ఆటో డ్రైవర్లను ఆలోచింపజేసినవిగా వున్నాయి. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ వరంగల్ ఏసిపి నందిరాంనాయక్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు రామకృష్ణ, షూకూర్, నాగబాబు, ఆర్.టి.ఓ. అధికారులు రామేష్ రాథోడ్, జైపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐలు విజయ్, రామారావు, ఉమాకాంత్‌తో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# 1లక్షా 50వేల రుణమాఫి రైతు ఖాతాలోకి..

మొదటి పేజి తరువాయి



రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడుత రైతు రుణమాఫి 1లక్షా 50వేలను మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులు హైద్రాబాద్ నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడత రైతు రుణమాఫి ద్వారా జిల్లాలోని 18మండలాల 16611మంది రైతులకు 178కోట్ల39లక్షల 509 వేల నిధులు మంజూరి అయ్యాయని తెలిపారు. లక్ష నుండి లక్షా యాభైవేల లోపు రుణం ఉన్న రైతులకు ఈ రుణమాఫి వర్తిస్తుందన్నారు. నేరుగా రైతుల ఖాతాలోకి జమ అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేశామని బ్యాంకర్లు, వ్యవసాయ సహకార శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవోలు నర్సింహారావు, అలివేలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, ఎవోలు తిరుపతిరెడ్డి, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఎఈవోలుచ సొసైటి చైర్మన్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

*వెంకటాపూర్, జూలై 30, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా ఎస్పీ వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రికార్డులు పరిశీలించారు. కేసుల నమోదు వాటి స్థితి గతులను తెలుసుకొని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. బాధిత వ్యక్తుల నుండి ఫిర్యాదు అందిన వెంటనే రశీదు అందజేయాలని, ఎఫ్ఐఆర్ ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని, రిసెప్షన్ డ్యూటీస్‌లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఆయన తెలిపారు. నేర పరిశోధనలో ఇన్వెస్టిగేషన్‌లో అధికారి సాక్షాధారాలను సేకరించడంలో నైపుణ్యాంగా వ్యవహరించాలని, విపిఓ గ్రామంలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌజ్ అధికారికి తెలియజేయాలని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో గల నమోదు కాబడని మరియు వదిలి వేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్, ములుగు సిఐ శంకర్, ఎస్సై జక్కుల సతీష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ఫలాలు ప్రతి రైతుకు చేరాలి

మొదటి పేజి తరువాయి

మండల ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రి వర్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్షరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు విడుతల లో కలిపి ములుగు జిల్లాలో మొత్తం 19 వేల 644 మంది రైతులకు 137 కోట్ల రుణమాఫి సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 12 వేల 906 రైతులలో దాదాపు 99% మేర రుణాలు ఖాతాల్లో జమచేయడం జరిగింది. ఇప్పటి వరకు 11 కోట్లను రెన్యువల్ చేసి రైతుల ఖాతాలలో నిధులు జమచేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 6738 రైతులకు 67 కోట్లపైగా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందకు చర్యలు తీసుకున్నామని రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫి ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. 12 డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నైతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువ్ చేసుకున్న రుణాలుఅసలు, వడ్డీ కలిపి 2 లక్షల



రూపాయల వరకుప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి ఉన్నప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. జిల్లాలోని 9 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని మండలల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వజయ్ చంద్ర, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, డి.సి.ఓ. సర్దార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, పిఎస్ సీ ఎస్ సొసైటీ ఛైర్మన్లు, సిఈఓలు బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ గౌడ్, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ పరిపాలనకు తలమానికం

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

కలెక్టరేట్ పరిపాలనకు తలమానికమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయపు వివిధ శాఖల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాని ఆర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయపు ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ పైలింగ్‌లో నమోదు చేయాలన్నారు. సిబ్బంది తక్కువగా ఉన్న సెక్షన్లలో సిబ్బందిని నియమించాలని అన్నారు. ఇన్వార్డ్, అవుట్ వార్డు దరఖాస్తులు రిజిస్టర్‌లో నమోదు చేస్తూ సంబంధిత శాఖల అధికారులకు పంపాలని, తప్పని సరిగా అందజేసిన లేఖలక సంతకం తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు వెబ్సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పైల్స్ పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని చెప్పారు. ఐడిఓసి కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఐడిఓసి కార్యాలయం పరిశుభ్రతకు నియమించిన సిబ్బందికి క్రమం తప్పక వేతనాలు మంజూరు చేయాలని, వేతనాలు చెల్లింపులో జాప్యం చేయొద్దని అన్నారు. కార్యాలయం పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్‌ను వినియోగించొద్దని సూచించారు. వివిధ సేవల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఓ ఖాజా మోహినుద్దీన్, పర్యవేక్షకులు శ్రీనివాస్, అబ్బాస్, వివిధ సెక్షన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

